
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 02, ఆగష్టు 2025 16 పేజీలు



## ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలి

కలెక్టర్ ఎం. హనుమంతరావు

2లో...



నిర్దేశిత సమయంలోగా అన్ని యూనిట్ల పనులు పూర్తి చేయాలి

బాధితులకు నష్టపరిహారం, భూసేకరణ పనులు సత్వరమే పూర్తిచేయాలి

అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత పాఠశాల పనులు ప్రారంభించాలి : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క


# వైటీపీఎస్ మొదటి దశ.. జాతికి అంకితం





మిర్యాలగూడ. ఆగస్టు 1 ప్రభాతవార్త:
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామంలో బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పాదనలో భాగంగా నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఒకటిలోనే 800 మెగావాట్ల విద్యుత్ సామర్థం కలిగిన 1వ యూనిట్ ని శుక్రవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు నల్లమాద ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి ఉప ముఖ్యమంత్రి

2 లో..



# తల్లి పాలు.. అమృతం

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

మొదటిరోజు గృహ సందర్శన కార్యక్రమం

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 4,203 అంగన్వాడి కేంద్రాలు

తల్లి ముర్రుపాలె బిడ్డకు మొదటి టీకా..

తాగిస్తే తల్లికి ఆరోగ్యం..

తాగితే బిడ్డ రక్తహీనతకు దూరం ..

7న ముగియనున్న వారోత్సవాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) /మునుగోడు
బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం. తల్లిపాలు అమృతంతో సమానం. బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనవి. అమ్మ పాలు అమృతంతో సమానమని పెద్దలు అంటారు. శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు తాగడం ఎంతగానో అవసరం. అమ్మ పాలు శిశువులకు సంజీవని లాంటివి. జన్మనిచ్చిన గంటలోపు శిశువులకు తల్లిపాలు తాగిస్తారు. ఆ తర్వాత ఆరు నెలల పాటు శిశువులకు తల్లిపాలు తాపిస్తారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు గాను శుక్రవారం ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో ఐ సి డి ఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు.

2 లో..




2వ పేజీలో..

# ఎన్నికల నిర్వహణలో నిమగ్నమైన.. అధికారులు

గుజరాత్ నుంచి జిల్లా కేంద్రానికి చేరుకున్న పోలింగ్ బాక్సులు

ఒకే కుటుంబం.. ఒకే వార్డు.. గ్రామం యూనిట్ గాఓటరు జాబితా..

కసరత్తు చేస్తున్న జిల్లా పంచాయతీ అధికారులు..

జిల్లాలో 428 జీపీలు, 3704వార్డులు

భువనగిరి,
ప్రభాతవార్త
ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారులు నిమగ్నమైనట్లు కనిపిస్తుంది ఎన్నికల నిర్వహణ కావాల్సిన పోలింగ్ బాక్స్ లను గుజరాత్ రాష్టం నుంచి జిల్లా కేంద్రానికి తెప్పించారు యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండల పరిధిలో గల 428 గ్రామపంచాయతీల్లో 3704 వార్డులో ఎన్నికల నిర్వహించేందుకు కావలసిన ఎన్నికల సామాగ్రి సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉంటేకుటుంబసభ్యులంతా ఒకేవార్డులో ఉండాలనే ఉద్దేశంతో గ్రామాన్ని యూనిట్గా తీసుకొని మళ్లీ ఓటరు

## తల్లిపాలు అమృతం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈనెల 7వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తారు. రోజుకో కార్యక్రమాన్ని చేపడతారు. శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఐసిడిఎస్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు ఆశాలకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గృహ సందర్శన చేశారు. గర్భిణీలు రెండు సంవత్సరాల లోపు పిల్లల పోషణ ఆరోగ్య సలహాలను ఇచ్చారు. సూర్యాపేట జిల్లాలో 1209 అంగన్వాడి కేంద్రాలు, నల్లగొండ జిల్లాలో 2,093 అంగన్వాడి కేంద్రాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 901 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆయా కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించి అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. తల్లిపాల వారోత్సవాల లో భాగంగా నేడు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కుటుంబ సభ్యులకు అవగాహన, ప్రసూతి ఆసుపత్రుల సందర్శన గంటలోపు తల్లిపాలను ప్రారంభించేలా ప్రోత్సహిస్తారు. పోస్టర్ల ప్రదర్శన వ్యక్తిగత గౌరవం పై అవగాహన కల్పిస్తారు. ఆగస్టు 4న అన్నప్రాసన, ఆహారము రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించడంపై అవగాహన కల్పిస్తారు. 5న 6 నుంచి 24 నెలల పిల్లల తల్లులకు తల్లిపాల పద్ధతులు పోషణ లోపాలున్న పిల్లలకు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగు నిర్వహిస్తారు. 7 న స్వయం సహాయక సంఘాల బృందాల మహిళలతో సమావేశాలు నిర్వహిస్తారు. రోజుకో కార్యక్రమాన్ని చేపట్టి వారోత్సవాలలో తల్లిపాల ప్రాధాన్యతను తెలియజేయనున్నారు. తల్లిపాలు సేవించడంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. పోషకాలు ఉంటాయి. శిశువుకు వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తాయి. కామెర్ల వ్యాధి నుంచి రక్షిస్తాయి. పిల్లల జీర్ణాశయాన్ని శుభ్రపరుస్తాయి. తల్లి రొమ్ములో మిలియన్ల సంఖ్యలో పాల ఉత్పత్తి గ్రంధులు ఉంటాయి. బిడ్డ ఎంత ఎక్కువగా పాలు తాగగలిగితే అన్ని ఉత్పత్తి అవుతాయి. శిశు మరణాలు తగ్గుతాయి. ఔషధాలు సీసాలు పాలపీకలు వంటివి కొనే అవసరం లేకుండా కుటుంబం పై ఆర్థిక భారం తగ్గుతుంది. పిల్లల అభివృద్ధికి తోడ్పడుతుంది. వారోత్సవాలు ప్రారంభం రోజున సర్ఫ్, మెప్మా సిబ్బందితో అంగన్వాడి ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తల్లిపాలు బిడ్డలకు అందించాల్సిన ఆవశ్యకత గర్భిణీలు పాటించాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారము తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. తల్లిపాలలో మాంసకృత్తులు, విటమిన్ ఏ పుష్కలంగా ఉంటాయి. బిడ్డ జన్మించిన దగ్గర నుండి ఆరు నెలల పాటు రోజు ఎనిమిది నుంచి పది సార్లు తల్లిపాలు ఇవ్వాలని వారు తెలియజేశారు. తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని కూడా అందించాలన్నారు. గర్భిణీలు కూడా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పోషక విలువలు ఉన్న పాలు చేపలు గుడ్లు తాజా కూరగాయలు పండ్లు మొలకెత్తిన విత్తనాలు తగిన మోతాదులో తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ర్యాలీలు కూడా చేపట్టి ప్రజలను చైతన్య పరిచేలా చర్యలు తీసుకుంటున్నారు. రానున్న ఆరు రోజులపాటు పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి బిడ్డల ఎదుగుదలకు తోడ్పడేలా చర్యలు తీసుకోనున్నారు.

## వైటీపీఎస్ మొదటి దశ జాతికి అంకితం

**(మొదటి పేజీ తరువాయి..)**





మల్లు భట్టి విక్రమార్క జాతికి అంకితం చేశారు. అనంతరం 970 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సమీకృత టౌన్ షి ప్ పనులకు శంకుస్థాపన చేసి వన మహోత్సవం కింద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వై టి పి ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వై టి పి ఎస్ లోనే యూనిట్ 1 ద్వారా 800 మెగావాట్ల విద్యుత్ నందించే యూనిట్ ను జాతికి అంకితం చేయడం సంతోషకరమన్నారు. 2025 జనవరి 21న 2 వ యూనిట్ ను జాతికి అంకితం చేసిన అనంతరం స్టేజ్ వన్ లోని అన్ని యూనిట్లు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పాదన చేస్తుండగా స్టేజి2కు సంబంధించిన యూనిట్ ల లో నిర్దేశిత లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసి జనవరి 2026 లో జాతికి అంకితం చేసేలా చర్యలు తీసుకుంటా మన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్ణిత సమయాన్ని నిర్దేశించుకుని నిర్ణయించు కున్న కార్యాచరణ ప్రకారం నిర్దిష్ట కాల పరిమితి మేరకు క్యాలెండర్ రూపొందించుకొని పనులు చేస్తున్నట్లు తెలిపారు. ఏడాదిలోనే రెండు యూనిట్లు పూర్తి చేయడం గాక, ఈ ఏడాది ఆఖరి నాటికి మిగిలిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ యూనిట్ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలపై పడే భారాన్ని తగ్గించాలని క్షేత్రస్థాయి లో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ విద్యుత్ ఉత్పాదనతోపాటు వైటీపీఎస్‌లో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిర్దేశించిన సమయంలో అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ అందించేందుకు వైటి పిఎస్ అధికారులు పనులను ప్రాధాన్యత క్రమంలో విభజించుకోవాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత పాఠశాల ఏర్పాటు, పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రి నిర్మాణం, అంబులెన్స్ ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బందికి క్వార్టర్స్ కట్టిస్తున్నామన్నారు. భారీ వాహనాల రద్దీతో రహదారులు దెబ్బ తిన్నందున సీసీ రోడ్డు పనులు మొదలు పెట్టడం అందులో భూములు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం పరిహారాన్ని గాలికి వదిలేస్తే తాము ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి ఉద్యోగాలు, పునరావసకల్పన చేస్తున్నట్లు తెలిపారు. పులిచింతల కింద చిట్యాల మండలంలో నష్టపోయిన రైతులకు కూడా ఉద్యోగాలు, పరిహారం అందజేస్తున్నట్లు వెల్లడించారు. పవర్ ప్లాంట్ ఆవరణలోని డిఏవి పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల పౌరసర శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి మాట్లాడుతూ తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడే విష్ణుపురం డబల్ రైల్వే లైన్ మంజూరు చేశానని, 93 కిలోమీటర్ల రైల్వే పనులకు సరైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి రానందున పనులు ఆలస్యం అయ్యాయని, అవి ఇప్పటివరకు పూర్తి కానందున వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర రోడ్లు!! భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పవర్ ప్లాంటుకు అవసరమైన రహదారులను పూర్తి చేసేందుకు 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడం కాకుండా వాటికి క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) మాట్లాడుతూ నియోజకవర్గంలో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పటికీ సామాజిక బాధ్యతగా చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఎలాంటి సహకారం అందించడం లేదన్నారు. రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలయంలోనే సిఎస్ఆర్ కింద నిధులు విడుదల చేశామని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 10 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. వై టి పి ఎస్ లోని అన్ని విభాగాలు లాక్ బుక్ అంతర్గాల నమోదు తప్పనిసరిగా చేయాలని, ప్రతి ఉద్యోగి గుర్తింపు కార్డుతోనే యాక్సిస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని యూనిట్లలో పాటించే ప్రోటోకాల్ పై చాట్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ప్రోటోకాల్ ని ఉన్నతీకరించాలన్నారు. అనంతరం పవర్ ప్లాంట్ పనుల పురోగతిపై రాష్ట్ర జంతు డాక్టర్ హరీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుత పరిస్థితి వివరించారు.

నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పనులు పూర్తి చేయడానికి కాకుండా కంట్రోల్ యూనిట్లు, రైల్వే లైను ఇతర పనులపై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, జిల్లా పాలన అధికారి ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవా ర్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోల్ డైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై రాజశేఖర్ రెడ్డి, జెన్కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్కో హెచ్ఆర్ డైరెక్టర్ వి.కుమార్ రాజు వై టి పి ఎస్ పర్యవేక్షక ఇంజనీరు సమ్మయ్య ఇతర ఇంజనీరింగ్ అధికారులు. డీఎస్పీలు రాజశేఖర్ రాజు. ఈ. రవీందర్. సిఐలు సోమ నరసయ్య. మోతీరాం. పి ఎన్ డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో నిమగ్నమైన అధికారులు

**(మొదటి పేజీ తరువాయి..)**

జాబితా తయారు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటికే మండలం యూనిట్గా అధికారులు ఓటరు జాబితాతయారు చేశారు. తాజాగాఉన్నతస్థాయిఅధికారుల నుంచి అందిన ఆదేశాల మేరకు గ్రాస్థాయిలో వార్డుల వారీగా ఓటరు జాబితాను పంచాయతీ అధికారులు తయారు చేస్తున్నారు. దీంతోమళ్లీ కొత్త ఓటరు జాబితా విడుదల కానుంది.జిల్లా వ్యాప్తంగా 532498 మందిఓటర్లు ఉండగా 264765మంది పురుషులు,267729 మంది మహిళా ఓటర్లు, 4 గురు ఇరులు ఉన్నారు. ఓటర్ల సంఖ్యను పరిగణలోకి తీసుకొని జిల్లా వ్యాప్తంగా 3704పోలింగ్ కేంద్రాలనుఏర్పాటు చేస్తున్నారు.మండల స్థాయి నుంచి గ్రామస్థాయికి..ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికల కమిషన్ సూచమేరకు పంచాయతీ రాజ్ శాఖ మండలాన్నియూనిట్గా తీసుకొని ఓటరు జాబితాను సిద్ధంచేసింది. గతంలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లోకుటుంబంలో ఇద్దరు, ముగ్గురు సభ్యులు ఉంటే ఒకరి ఓటు ఒక వార్డులో, ఇంకొకరి ఓటుమరో వార్డులో ఉన్నాయి. అలాంటి సంఘటలు పునరావృతం కాకుండా ఈసారి గ్రామంయూనిట్గా ఓటరు జాబితా తయారు చేస్తుండడంతో కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే వార్డులో ఉండనున్నాయి. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల్లో పారదక్శత పెంచేలా అధికారులు పక్కా ప్రణాళికలతో ముందుకు పోతున్నారు ఇప్పుడు గ్రామాన్నియూనిట్గా తీసుకుని వార్డుల వారీగా జాబితాతయారీకి ఆదేశాలు రావడంతో పంచాయతీ కార్యదర్శులు ఖచ్చితమైన సమాచారం తీసుకుని ఓటజ్లాబితాను సిద్ధం చేస్తున్నారు. సిద్ధం చేసిజాబితాను పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓద్వారా.. డీపీఓలకు సమర్పిస్తారు.ప్రస్తుతం తయారు చేసే గ్రామస్థాయి ఓటరుజాబితాతోనే ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లనున్నట్లుతెలిసింది. సర్పంచ్ ఎన్నికల కంటే ముందుగాజెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పరిషత్ ఎన్నికలకు ప్రస్తుతం తయారు చేసేఓటర్ల జాబితానే ఉపయోగపడనుంది. వార్డుగ్రామం యూనిట్ గాజాబితానుతయారు చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. ఇదిలా ఉండగా అడ్డగూడూరు మండలంలో 150 వార్డులు ,ఆలేరు మండలంలో 140 వార్డులు, ఆత్మకూరు మండలంలో 192 ,పోచంపల్లి మండలంలో 192 ,భువనగిరి మండలంలో 294 వార్డులు ,బీబీనగర్ మండలంలో 284 వార్డులు, బొమ్మలరామారం మండలంలో 284 వార్డులకు ,చౌటుప్పల్ మండలంలో 236 వార్డులకు, గుండాల మండలంలో 182 వార్డులకు ,మోటకొండూరు మండలంలో 170 వార్డులకు, మోత్కూరు మండలంలో 88 వార్డులకు, సంస్థాన్ నారాయణపురం మండలంలో 260 వార్డులకు, రాజాపేట మండలంలో 206 వార్డులకు,రామన్నపేట మండలంలో 232 వార్డులకు, తుర్కపల్లి మండలంలో 266 వార్డులకు, వలిగొండ మండలంలో 330 వార్డులకు, యాదగిరిగుట్ట మండలంలో 198 వార్డుల చొప్పున జిల్లాలో 37 04 వార్డులకు ఎన్నికల నిర్వహించేందుకు ప్రభుత్వం ఆలోచనలు చేస్తుండడంతో అందుకు అనుగుణంగా జిల్లా పంచాయతీ అధికారులు పోలింగ్ సామాగ్రిని సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో అత్యధికంగా 330 వార్డులు వలిగొండ మండలంలో ఉండగా అతి తక్కువగా మోత్కూరు మండలంలో 88 వార్డులు ఉన్నాయి.

## ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టాలి

**భువనగిరి,ఆగస్టు 31 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం కూనూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ,అవి ఏ ఏ దశలో ఉన్నాయోనని ఎంపిడి ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నిర్మాణ పనుల జరిగినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయానని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణానికి ఉపయోగించే ఇసుక, ఇటుక లని పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులకు ఇసుక,సిమెంట్, స్టీల్,ఇటుక వంటివి రేట్లు మాట్లాడి తక్కువ ధరలకే ఇప్పిస్తున్నారనని సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో టిఆర్ఎస్ జెండాను ఎగరవేయాలి

పెద్దవూర, ఆగస్టు 1 ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్ఎస్ జెండాను ఎగరవేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్ ఎంపీపీ సలహాదారుడు చెన్ను సుందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గ్రామపంచాయతీ కేకే తండ గ్రామపంచాయతీలో శుక్రవారం టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్. ఎంపీపీ సలహాదారుడు. చెన్ను సుందర్ రెడ్డి. అధికార ప్రతినిధి పొదిల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు తుంగతుర్తి మాజీ సర్పంచ్ మెండే సైదులు యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలు తప్ప. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం లేదన్నారు. రుణమాఫీ పూర్తిగా ఇవ్వలేదని పేర్కొన్నారు. మహిళలకు ఇస్తున్న 2500 మాటకైనా కాన రావట్లేదని తెలిపారు. విద్యార్థికి ఇస్తానన్న స్కూటీ ల్యాబ్ ట్యాబులు జాడలేవు అన్నారు. ఇలాంటి ఉచిత హామీలు ఎన్నో ఇచ్చిన ఈ దివాళీ కోరు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ



ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకొని వస్తారని వాళ్ళు ఎద్దేవా చేశారు. ప్రతి పల్లె తండాను కదిలించిన మళ్లీ సారు కెసిఆర్ రావాలని కోరుతున్నారన్నారు. ప్రజలు ఆశిస్తున్నారని వారు అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలో భాగంగా. పేదవాళ్ళని విస్మరించి. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఎక్కువ ప్రాధాన తీస్తున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కి.నాగిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ కిషన్ నాయక్. చందు నాయక్, ప్రభాకర్ రెడ్డి, కే మోహన్ నాయక్, సైదా నాయక్, జె ఆంజనేయులు యాదవ్, తీ.శ్రీను నాయక్, కే వెంకట్ రెడ్డి, కే మల్లారెడ్డి, పవన్ నాయక్, ఎం చిన్న, సైదా నాయక్, గోనే నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## నల్గొండలో పిచ్చికుక్కల బీభత్సం..

ఇరువురికి గాయాలు

**నల్గొండ రూరల్ మండలం ఆగస్టు 01, ప్రభాతవార్త:** నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం గ్రామపంచాయతీలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేశాయి. గ్రామానికి చెందిన ఇద్దరిపై దాడి చేసి తీవ్రంగా గాయ పరచడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామానికి సమీపంలో డంపింగ్ యార్డ్ కారణంగా కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను గాయపరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుక్కలతో పాటు గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని చిన్నారులను, మహిళలను భయపెడుతూ ఇండ్లలోకి ప్రవేశించి బీభత్సం సృష్టిస్తున్నాయని, పంట పొలాల్లో కూడా కోతులు పంట నష్టం చేస్తున్నాయని తెలిపారు. గ్రామ అధికారులు, మున్సిపల్ అధికారులు తక్షణమే నియంత్రణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.


## సాగర్ కెనరా బ్యాంకును తరలించొద్దు... బ్యాంకు ఖాతాదారులు

నాగార్జునసాగర్, ప్రభాతవార్త ఆగస్టు,1:

నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో ఉన్న కెనరా బ్యాంకును సాగర్ నుంచి తరలించవద్దని బ్యాంకు ఖాతాదారులు కోరుతున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా నాగార్జునసాగర్ హిల్ కాలనిలో సాగర్ ప్రజలకే కాకుండా సాగర్ చుట్టుపక్కల ఉన్న గ్రామాల, తండాల రైతులకు సేవలు అందించిన కెనరా బ్యాంకు ను అనుముల మండలం హాలియా కు తరలించడానికి రంగం సిద్ధమైంది. ఈ విషయాన్ని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యాలయంలో కూడా తెలియచేస్తూ ప్రస్తుతము కెనరా బ్యాంకు ఉన్న భవనాన్ని త్వరలోనే అప్పగిస్తామని తెలియజేసినట్లుగా తెలుస్తుంది. గత రెండు మూడు నెలల క్రితమే ఈ విషయం వెలుగులోకి వచ్చిన ఖాతాదారుల నుండి నిరసనలు రావడంతో ఆగిపోయింది. కాగా శుక్రవారం నాడు సాగర్ లోని కెనరా బ్యాంకు ను అనుముల మండలం హాలియాలోకి తరలిస్తున్నట్టుగా బ్యాంకు బయట గోడలకు నోటీస్ బోర్డ్ ను అతికించారు. దీంతో బ్యాంకు వినియోగదారులు, ఖాతాదారులు తమ ఆర్థిక లావాదేవీలు చేయాలంటే సాగర్ నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హాలియాకు వెళ్లాలా అని ఆందోళన చెందుతున్నారు. వేల మంది ఖాతాదారులు ఉన్న నాగార్జునసాగర్ కెనరా బ్యాంకు ను వేరే ప్రాంతానికి తరలించడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ బ్యాంకులో చుట్టుపక్కల ప్రాంతాల రైతులు, సాగర్లోని ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు గత కొన్ని సంవత్సరాలుగా ఖాతాదారులుగా ఉండి సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యాంకును తరలిస్తురని తెలుసుకొని ఆందోళన గురవుతున్నారు. సాగర్ నుండి కెనరా బ్యాంకును హాలియా కు తరలించడం కంటే హాలియా లోనే మరో కొత్త బ్రాంచ్ ని కెనరా బ్యాంక్ వారు ఏర్పాటు చేసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఖాతాదారులకు సేవలు అందిస్తున్న కెనరా బ్యాంకు ను సాగర్ నుంచి తరలించవద్దని స్థానిక ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లుగా రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

## ఆర్. ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన.. ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి, జడ్జి స్వప్న

నిడమనూరు ప్రభాతవార్త ఆగస్టు 1



నిడమనూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన జూనియర్ సివిల్ కోర్టులో కక్షి దారుల సహాయంతో శ్రీ వజ్ర తేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో లక్ష రూపాయల వ్యయంతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి మరియు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి టి. స్వప్న కలిసి ప్రారంభించారు. నూతనంగా కోర్టు భవనంలో కక్ష దారుల కోసం ఆర్ ఓ ను ఏర్పాటు చేసినందుకు వజ్ర తేజ రైస్ మిల్లు యజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ సాధన ఏ జి పి బార్ అసోసియేషన్ కార్యదర్శి పున్నం చిన్న వీరయ్య, వజ్ర తేజ రైస్ మిల్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిప్రోలు యాదగిరి, కుక్కడ పు పరమేష్, చిట్టిపోలు హేమంత్,నెలంటి శ్రీనివాస్, న్యాయవాదులు పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్,బొల్లం శ్రీనివాస్, బిఎస్ఎన్ రాజు, అబ్దుల్ హలీం, మాయ కోటి, వినోద్, స్వర్ణలత, మెగా రెడ్డి, మట్టయ్య సూపరెడెంట్ , శర్మ, కోర్టు సిబ్బంది, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మానసిక ఎదుగుదలకు పుస్తక మే నేస్తం..కావాలి

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఆగష్టు 01:** (తెలంగాణ విద్యా వికాస వేదిక కన్వీనర్. మరో గ్రంథాలయ ఉద్యమ ప్రచారకుడు) శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మన గదుల్లో విద్యార్థుల మానసిక ఆందోళనలకు సమాజంలో పెరిగిపోతున్న హింస ప్రవృత్తికి ఒకవైపు రకరకాల పోర్న్ వీడియోలు, అశ్లీల సినిమాలు,సెల్లు మత్తులో తూగుతున్న భావితరం విద్యార్థులకి తెలుగు ఆంగ్లం హిందీ టీచర్లు తమ పాఠ్యాంశాల బోధనాలతో పాటు ప్రతిరోజు కథను ఓ పుస్తకం పరిచయం చేయడం బీరువాల్లో చిరిగిపోతున్న బాల సాహిత్యాన్ని బయటకు తీసి రీడింగ్ కార్నర్ ల ను ఏర్పాటు చేసి పిల్లలు పుస్తకాలు చదివే టట్లు గా ప్రేరేపించవలసిన కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ప్రభాకర్ తిరుమలగిరి సాగర్ పెద్దవూర లో జరిగిన కాంప్లెక్స్ సమా వేశాల్లో ఆయా ప్రాంతాల టీచర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తరగతిగది ఓ సమాజమేనని సమాజంలో ఉన్న అన్ని సమస్యలు తరగతి గదిని ప్రతిబింబింప చేస్తాయని మానసిక శాస్త్రం చదివిన శిక్షణ పొందిన టీచర్లు వాటిని అర్థం చేసుకొని క్రమశిక్షణ పేరిట పిల్లలను నిందించటము శిక్షించడం అవహేళన చేయటము కాకుండా పిల్లల మీద ఇతర మీడియాల వల్ల



కలుగుతున్న ప్రభావాలను తొలగించడానికి పుస్తక పఠనం దోహద పడుతుంద ని ఖాళీ సమయాలే కాకుంటే పాఠం చెప్పేముందు పుస్తకాన్ని పరిచయం చేయడం అందులోని సారాంశాన్ని లేదా ఒక కథ లోని నీతిని మానవ విలువలకు సంబం ధించిన అంశాలను భాషా ఉపాధ్యా యులుగా ఇంగ్లీష్ హిందీ తెలుగులో విశదీకరించాలని అన్నారు. పిల్లల్లో పెరిగిపోతున్న క్రమశిక్షణ రాహిత్యాం: డ్రెస్ కోడులు కటింగ్ హెయిర్ సినీచ సంస్కృతి నీ తల్లిదండ్రులు టీచర్లు కలిసి సరి చేయవలసిన సందర్భంలో మందలిస్తే టీచర్ల మీద దాడి చేసే సంస్కృతిని తల్లిదండ్రులు క్రమశిక్షణ పేరుతో ప్రతి విషయంలో విద్యార్థులను దండించి దూషించే టీచర్లు తన వైఖరులు మార్చుకోవాలని పిల్లలు టీచర్లకు శత్రువులు కాదు టీచర్లు పిల్లల మానసిక శారీరక ఎదుగుదలకు దోహదపడే సెకండ్ పేరెంట్స్ అన్న దృక్పథంతో విద్యార్థులు కూడా టీచర్ల చెబుతున్న అంశాలను వినడం పరిశీలించడం ప్రశ్నించడం గౌరవపూర్వ కంగా కొత్త విషయాలను తెలుసుకోవడం నేర్చుకోవాలని అన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన తిరుమలగిరి సాగర్ మండల విద్యాధికారి శ్రీనివాస్ మరో గ్రంథాలయ ఉద్యమం ప్రచ రించిన సమాజానికో బహిరంగ లేక పుస్తక పఠనం యొక్క ఆవశ్యతను తెలియజేసే కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పుస్తక పఠనం పట్ల సమాజం పట్ల రేపటి తరం భవిష్యత్తు దుష్ట తెలంగాణ సమాజాన్ని ఉన్నదీకరించే క్రమంలో టీచర్లు ప్రభాకర్ చేస్తున్న గ్రంథాలయోద్యమంలో భాగంగా పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు పుస్తకాలు చదివించడం వాళ్లలో కొత్త ఆలోచనలు రేకెత్తించే ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

భార్యకు గాయాలు

**మునగాల ఆగస్టు 1 ప్రభాతవార్త:** న మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో 65వ నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్యకు గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండలం కటకమ్మ గూడెం గ్రామానికి



చెందిన పాలమాకుల సోమయ్య శుక్రవారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో తన అప్పి ట్రాలీ ఆటోలో కోడిగుడ్లు పావులకు అమ్మకం చేసి, తిరిగి కోదాడ వెళ్లేందుకు స్థానిక రిలయన్స్ పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న జాతీయ రహదారి వద్దకు రాగా, ఇదే రహదారిపై సూర్యాపేట నుండి కోదాడ వైపు వెళ్తున్న టాటా ఏసీ ట్రాలీ ,ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా అతి వేగంగా నడుపుతూ వెనక నుండి కోడిగుడ్ల ఆటోను ఢీకొనగా కోడిగుడ్ల ఆటో డ్రైవర్ పాలమాకుల సోమయ్య(43) అక్కడికక్కడే తీవ్ర గాయాలకు గురై అక్కడికి అక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో కోడిగుడ్ల ఆటో లో ఉన్న మృతుడి భార్య ధనమ్మ కు స్వల్ప గాయాల పాలయ్యారు. ఆమెను కోదాడ ప్రైవేట్ వైద్యశాలకు తరలించి వైద్య సహాయం అందిస్తున్నారు, ఈ ఘటనలో మృతి చెందిన సోమయ్య మృతదేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు శవ పంచనామ నిమిత్తం తరలించామని ఘటనపై సోమయ్య కుమారుడు కార్తీక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## నాగార్జునసాగర్ ఆధునిక దేవాలయానికి భద్రతను తుంగలోకి తొక్కుతోన్న సీఆర్పీఎఫ్, ప్రభుత్వ యంత్రాంగం

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 1

విచ్చలవిడిగా ప్రైవేట్ వాహనాలు ప్రధాన డ్యామ్ పైకి అనుమతిసిఫార్స్ ఉంటే చాలు భారీగా డ్యామ్ మీదకు వాహనాలను అనుమతిసామాన్యులు వెళ్తే డ్యామ్ భద్రత సాకుగా చూపిస్తూ వెనక్కి పంపిస్తోన్న భద్రతా సిబ్బందిఅదే సిఫార్సు ఉంటే మాత్రం ఏ భద్రతా నియమాలు పట్టవు అన్నట్లు వ్యవహార శైలికనీసం వాహనాల తనిఖీలు కూడా లేకుండానే



అనుమతిద్యాం, ప్రభుత్వ అధికారుల తీరుపై సామాన్య పర్యాటకుల మండిపాటుసామాన్యులకు వర్తించే భద్రతా నియమాలు బడాబాబులకు వర్తించవా అంటూ ఆగ్రహం

# సీజనల్ వ్యాధులపై అవగాహన

***నడిగూడెం, ఆగస్టు 1, ప్రభాతవార్త:***
నడిగూడెం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాల, వసతిగృహాలలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సీజనల్ గా వ్యాపించే వ్యాధులపై శుక్రవారం అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నట్లయితేనే మనం ఆరోగ్యంగా ఉంటామని, ముఖ్యంగా ఈ వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు రాకుండా ఉండాలంటే నీరు నిలువ లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దోమలను పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని అన్నారు. దోమల ద్వారా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడువాపు బోదకాలు వ్యాధులు వస్తాయని కావున నీటి నిలువ లేకుండా చూసుకున్నట్లైతే దోమల వ్యాప్తి జరగకుండా ఉంటుందని అన్నారు. సీజనల్గా వ్యాపించే వ్యాధులు వాటిని అరికట్టడం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురుకుల వసతి గృహంలో వంటశాలను హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురవరం ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలు సుజాత, రాధ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ నాయక్, వైస్ ప్రిన్సిపాల్ జానీ పాషా, అధ్యాపకులు శ్రీధర్, ఉపేందర్ మహేష్ కృష్ణ, శ్రీను, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ హైమవతి, స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి త్రి, ఉపాధ్యాయునులు సునీత కవిత విద్యార్థినులు పాల్గొన్నారు.



# శిశువులకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం

***అనంతగిరి ఆగష్టు 01 ప్రభాత వార్త:***
శిశువులకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని తహశీల్దార్ హిమబిందు, అనంతగిరి పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ పుష్పలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంగా అన్నారు. శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు తల్లిపాల వారోత్స వాలను ప్రారంభించారు. తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని వారు తెలియజేశారు. వైద్య ఆరోగ్య శాఖ తో పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతి రాజ్ శాఖల సమన్వయముతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంట లో తల్లి పసుపు రంగులోని ముర్రుపాలు బిడ్డకు అమతం లాంటివి అని వివరించారు. తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు. వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని చెప్పారు. బిడ్డకు మొదటి 6 నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారు. 6 నెలలు దాటిన తరువాత తల్లి పాలతోపాటు అనుబంధ ఆహారం కూడా ఇస్తారని తెలిపారు. తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన



వ్యాధుల నుండి కాపాడతాయని తెలిపారు. పిల్లల మేధస్సు ను మెరుగుపరచడంలో తల్లి పాలు సహాయపడతాయన్నారు. ముఖ్యంగా గర్భిణి స్త్రీలకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అన్ని గ్రామాల పరిధిలోను తల్లి పాల వారోత్స వాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి ఉపేందర్, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో మాదిగలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

***కోదాడ, ఆగస్టు 1, ప్రభాతవార్త:***
ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ దక్షి ణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింత బాబు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్స రాలు కావస్తున్నా మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంబేద్కర్



అభయహస్తం పథకంతో ప్రతి మాదిగకు 12 లక్షల రూపాయలు ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా డప్పు, చెప్పు కుట్టుకునే మాదిగలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వడంతోపాటు లెదర్ పార్కులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, కార్యదర్శి బొల్లెపోగు స్వామి, పిడమర్తి బాబురావు, సోమపొంగు శ్రీను, చింతా రాము తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పీజీ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి..

***కోదాడ, ఆగస్టు 1, ప్రభాతవార్త :***



ఈనెల 3 తేదీన నిర్వహించనున్న నీట్ పీజీ ప్రవేశపరీక్షకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు . శుక్రవారం పట్టణంలో నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహించే సనా ఇంజనీరింగ్ కళాశాలను ఆయన సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవేశ పరీక్ష ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడునట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి పరీక్ష హాల్లోనికి అభ్యర్థులను అనుమతించనున్నట్లు ఆయన తెలిపారు పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో 50 మంది విద్యార్థులు , సూర్యాపేట పట్టణంలోని ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాలలో 180 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నట్లు ˇ తెలిపారు. సన ఇంజనీరింగ్ కళాశాలలో 50 మంది అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు హాజరుకానున్నందున 50 కంప్యూటర్లతో పాటు 20 అదనపు కంప్యూటర్లను సిద్ధంగా ఉంచినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమన్నారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను జామర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# రాజకీయ రణభేరి కి ఆర్యవైశ్యులు తరలి రావాలి

***కోదాడ, ఆగస్టు1, ప్రభాతవార్త:***



ఈనెల 3 వ తేదీన రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల హక్కుల సాధనకై హైదరాబాదులో జరగనున్న ఆర్యవైశ్య రాజకీయ రణభేరికి జిల్లా నలుమూలల నుండి ఆర్య వైశ్యులు అధిక సంఖ్యలో తరలిరావాలని సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు తెలిపారు. వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో పర్యటించి ఆర్యవైశ్యులను సమాయత్త పరిచినట్లు తెలిపారు. ఆర్య వైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## రణభేరి విజయవంతానికి విస్తృత ప్రచారం

**నడిగూడెం,** ఈనెల 3న హైదరాబాదులో జరిగే ఆర్యవైశ్య రణభేరి మహాసభను విజయవంతం చేయాలని జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లాలోని 23 మండలాలలో సమావేశాలు నిర్వహించి సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. జిల్లా నుండి స్వచ్ఛందంగా 2000 మంది తరలివస్తున్నట్లు తెలిపారు. వీరందరికీ సూర్యాపేట, చిట్యాల లో ప్రత్యేక ఏర్పాట్లతో పాటు భోజన సదుపాయము కల్పించినట్లు పేర్కొన్నారు.




# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

***నడిగూడెం, ఆగస్టు1, ప్రభాతవార్త:***



శ్రావణ శుక్రవారం సందర్భంగా స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అభిషేకాలు చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు ఈ సందర్భంగా లక్ష్మీ మ్రదేవికి కుంకుమ, గాజులు, వస్త్రాలు సమర్పించారు. శ్రావణ శుక్రవారం ప్రాధాన్యతను ఆలయ అర్చకులు తెలియజేశారు. శుభాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. కలశ పూజలు చేపట్టారు. మహిళలు వేకువ జామున తలంటు స్థానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి కుంకుమ పూజలో పాల్గొన్నారు. అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. మండలంలోని సిరిపురం, వేణుగోపాలపురం, రత్నవరం శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో కూడా కుంకుమ పూజలు ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలి

***నడిగూడెం, ఆగస్టు 1, ప్రభాతవార్త:***



నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం, రీడింగ్ రూమ్ లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ కోరారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాల యం విద్యార్థులకు రీడింగ్ రూమ్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల ఖాళీ పీరియడ్స్ లో తప్పనిసరిగా గ్రంథాలయంలో న్యూస్ పేపర్లు కథల పుస్తకాలు విజ్ఞాన వినోదానికి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నందున వాటిని ఉపయోగించుకోవాలని కోరారు. గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా జనరల్ నాలెడ్జ్ సంపాదించాలంటే గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు. లైబ్రరీ ఇంచార్జ్ డాక్టర్ జాన్ పాషా, అధ్యాపకులు శ్రీధర్ ,కృష్ణ ,మహేష్ ,ఉపేందర్, రజిత, తేజశ్రీ ,సుజాత, వీరన్న, మదార్ ,కే శ్రీనివాస్, వెంకటేశ్వరరావు నాగరాజు, శైలజ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రహదారి విస్తరణ పనులు



***నడిగూడెం, ఆగస్టు 1, ప్రభాతవార్త:***
మండలంలోని రత్నవరం నుండి నడిగూడెం వరకు రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. రహదారిపై కల్వర్టుల నిర్మాణము కొనసాగుతుంది. రహదారి విస్తరణ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ సంవత్స రము ఫిబ్రవరిలో నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వము నిధులు మంజూరు చేయడంతో శంకుస్థాపన చేసిన అనంతరము పనులు ప్రారంభించారు. ఇరుకు రహదారితో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రాకపోకలకు అసౌకర్యంగా ఉంది. రహదారి విస్తరణతో ఇబ్బందులు తొలగనున్నాయి. నిత్యం ఈ రహదారి గుండా మండలంలోని 15 గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారి ఇరుకుగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. సాధ్యమైనంత తొందరలో విస్తరణ పనులు పూర్తి చేస్తే వాహనాల రవాణాకు సౌకర్యంగా ఉంటుంది.

## కొమ్మాయిగూడెం గ్రామ సమస్యలు పరిష్కరించాలి

**రామన్నపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త**

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో తీవ్రంగా నెలకొన్న మంచినీటి సమస్య, కుక్కలు, కోతుల బెడద సమస్య నుండి ప్రజలను కాపాడదానికి వెంటనే అధికారులు చొరవ చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల కోసం శుక్రవారం ఇంటింటి సర్వే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజల సంఖ్య కు అనుగుణంగా సరిపడ మంచినీటి బోర్లు లేక ప్రజల తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,కుక్కల సమస్య తీవ్రంగా పేరుకుపోయి పశువులను మనుషులను గాయాల పాలు చేస్తున్నాయని తెలిపారు. ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజా పాలన గాడిదప్పిందని గ్రామాల్లో సమస్యలు తీవ్రంగా పేరుకుపోయానని వాపోయారు. కోతులు ఇండ్లలో



పెట్టిన ఆహార పదార్థాలను, పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయని వెంటనే సమస్య పరిష్కారం కోసం అధికారులు చొరవ చూపాలని, లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ నాయకులు ఎర్ర కాటమయ్య, పొట్లచెర్వు నాగయ్య, శానగొండ రాము, జల్లెల మల్లేశం, ఆకిటి శ్రీను,మల్లేశం, మచ్చ నరేష్ బాత్క మారయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీ

**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 01 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన మహాసభలో మండల కన్వీనర్ కూరెళ్ళ కిష్టయ్య ఆధ్వర్యంలో సిఐటియు సమావేశంలో మండల నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఇంద్రపెల్లి జ్ఞానేశ్వర్, రాగటి శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితో పాటుగా ఉపాధ్యక్షులుగా కొలెపాక నరసింహ, కె సైదులు, సహాయ కార్యదర్శి మందుల మహిపాల్, చెంచు చంద్రయ్య, కోశాధికారి కల్వల లక్ష్మయ్యను కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్మికులకు యూనిఫామ్స్, సబ్బులు, నూనెలను అందించాలన్నారు. ఈ




కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు నోముల స్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సోదగాని రమేష్, సోషల్ మీడియా కోల మచ్చగిరి, సభ్యులు ఎంఏ రఫిక్, కడకంచి అంజయ్య, బద్దుల రామచంద్రయ్య, గుడేటి ఎల్లయ్య, చింతల స్వాములు, ఇంద్రాల బజార్, మహిళ కన్వీనర్ ఏనూతల కవిత, గాదె హేమలత, ఇర్రి చంద్రకళ, రాచమల్ల లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**ఆత్మకూరు(ఎం) ఆగస్టు 01 ప్రభాతవార్త:**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వేముల అరుణ ఉపేందర్ దంపతుల ఇంట్లోకి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు. ఆ తర్వాత ఇంట్లో పాలు పొంగించి ప్రత్యేక పూజలు చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు వేముల అరుణ ఉపేందర్ దంపతులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గొర్రె పొట్టేలు, పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. గత కొన్నిఏళ్లుగా ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఉండి, కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు రావడంతో చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీర్ల ఐలయ్య కి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లావణ్య, ఎంపీడీవో రాముల నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, వర్కింగ్



ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్, మండల నాయకులు తండా శ్రీశైలం గౌడ్, హనుమంతు గౌడ్, దొంతరబోయిన భాస్కర్, పైల్ల దామోదర్ రెడ్డి, గుండెగాని ఐలయ్య, బొంత అంజయ్య కానుకుంట్ల యాదగిరి, ఎలగందుల మహేష్, చిత్తర్ల అనిల్ కుమార్ గౌడ్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ జాబితాకు జిల్లాస్థాయి కమిటీ ఆమోదం

**భువనగిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

చేనేత కార్మికులకు ప్రభుత్వం మాఫీ చేసిన లబ్ధిదారుల జాబితాను జిల్లా స్థాయి కమిటీ ఆమోదించింది శుక్రవారం స్థానిక సంస్థల అదనప కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలోరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత కార్మికుల వ్యక్తి గత రుణమాఫీ పథకంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని చేనేత కార్మికులు ఏప్రిల్ 1, 2017 నుంచి మార్చి 31, 2024 వరకు 39 బ్యాంకు లలో తీసుకున్న రుణాల వివరాలను సేకరించి అర్హత గల కార్మికుల జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు.లబ్ధిదారుల జాబితా ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలో 2380 చేనేత కార్మికులు రూ. 19.24 కోట్ల రుణమాఫీకి అర్హత సాధించారని జిల్లా చేనేత ,జౌళి శాఖ అసిస్టెంట్ శ్రీనివాస్ కమిటీ సభ్యులకు వివరించగా సమావేశంలో ఆమోదించారు . ఈ తీర్మానాన్ని రాష్ట్ర కమిటీకి పంపించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ జిల్లాస్థాయి సమావేశంలో ఆర్డి డి(హెచ్!!టి) పద్మ, , డిసిసిబి జనరల్ మేయర్ నర్మద. ఎల్ డి ఎం మేనేజర్ రామ కృష్ణ ,యాదాద్రి భువనగిరి, ప్రవీణ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిఆర్ఎస్ నేతల జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, ఆగస్టు 1 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ శాఖ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎండి.ఇబ్రహీం జనదిన వేడుకలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్ కట్ చేయించి మిఠాయిలను పంపిణీ చేశారు. వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పరమేష్, చిన్నం బాలరాజు, తొర్పునూరి నర్సింహా, ఆరుట్ల లింగస్వామి, వల్లందాసు సతీష్, గజేంద్ర, సుర్కంటి శంకర్‌రెడ్డి, ముషీర్, ఢిల్లీ శంకర్‌రెడ్డి, నలపరాజు రమేష్, టి.మల్లేశం, చెవ్వగోని మహేష్, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, మలిగె బాలక్రిష్ణ, పిల్లలమర్రి సాయికుమార్, రాకేష్ తదితరులున్నారు.






## కృష్ణమూర్తి స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

**భువనగిరి రూరల్ ఆగస్టు 01 ప్రభాతవార్త :**



భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం రాచరిక వ్యవస్థకు, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా పేద ప్రజలను ఒక్కటి చేసి సాయుధ రైతాంగ పోరాటంలో ముందు నడిచిన పోరాట యోధుడు, వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిన మానవతావాది కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ లో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, ఐలు జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, కళ్లెపు అడవయ్య, మాటూరి బాలరాజు, గద్దె నర్సింహ, గద్దం వెంకటేష్ , వీర్లపల్లి ముత్యాలు, మాయ కృష్ణ , వడ్డబోయిన వెంకటేష్ , వనం రాజు, సిలువేరు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిట్టల శ్రీనివాస్ ఆశయాలు సాధిద్దాం

**రామన్నపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త**



రామన్నపేట మండలంలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసే పోరాటాల్లో పిట్టల శ్రీనివాస్ వన్నెతెగ్గని పాత్ర వహించారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యుడు పిట్టల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి అనంతరం సుభాష్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ డివైఎఫ్ఐ నాయకుడిగా ఎదిగి మండలంలో సిపిఎం చేసే అనేక ప్రజా పోరాటాల్లో ముందుండి నడిపాడని అన్నారు. క్రమశిక్షణ, కార్యదీక్షతో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా చివరిదాకా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశాడన్నారు. టైలర్ వృత్తి చేస్తూ టైలర్ల సమస్యపై అనేక కార్యక్రమాలు నిర్వహించి వ్యవసాయ కార్మికులు,మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాడన్నారు. పిట్టల శ్రీనివాస్ లేని లోటు ప్రజాతంత్ర పోరాటాల్లో కనబడుతుందని, తన ఆశయ సాధన కోసం సిపిఎం కార్యకర్తలు కంకణబద్దులై కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మత్స్య సొసైటీ అధ్యక్షుడు కందుల హనుమంతు, జిల్లా కమిటీ సభ్యుడు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్,గొరిగే సోములు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాగటి ఉపేందర్,ఎండి రషీద్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నీల అయిలయ్య, పాల్వంచ జగతయ్య, పల్లె సత్యం,పులి బిక్షం, గొరిగే మల్లేష్,మెట్టు శ్రవణ్, శానగొండ రాము,రసాల రమేష్, శానకొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్, కుటుంబ సభ్యులు పిట్టల పద్మ మల్లేశం,దేవసరి శ్వేత రాజు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ముర్రుపాలె బిడ్డకు మొదటి టీకా



### ..తాగిస్తే తల్లికి ఆరోగ్యం.. తాగితే బిడ్డ రక్తహీనతకు దూరం ..07 తేదీ వరకు ప్రపంచ తల్లిపాలవారోత్సవాల నిర్వహణ

*మునుగోడు ఆగస్టు 01 ప్రభాత వార్త*

పుట్టిన బిడ్డ తోపాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇంట్లో సంతోషం వెల్లువిరుస్తుంది.. తల్లిదండ్రులు తన వారసుల కోసం ఎన్నో కలలతో ఎన్నో ఆశలతో పురిటి నొప్పులు భరించి బిడ్డకు తల్లి జన్మనిస్తుంది.. పుట్టిన బిడ్డ ఆరోగ్యకరంగా లేకుంటే ఆ తల్లిదండ్రులు పడే వేదన చెప్పనక్కర్లేదు... అలాంటి బాధలను రాకుండా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పుట్టిన బిడ్డకు అరగంటలోపు తల్లి పాలు పట్టిస్తే ఆ బిడ్డకు వరం.. అమృతం వంటిది. తల్లి ముర్రుపాలె బిడ్డకు మొదటి టీకా లాంటిది. తల్లిపాలు తాగితే రక్తహీనత నుండి బిడ్డకు రక్షణ.. తల్లిపాలు బిడ్డకు పట్టిస్తే తల్లికి ఆరోగ్యం. తల్లిపాల ప్రాధాన్యత.. తల్లికి బిడ్డకు ఎంత సురక్షి తమో, ఎంత పౌష్టికాహారమో తెలుసుకోవలసిన అవసరం ప్రతి తల్లిదండ్రులకు ఉందని మండల వైద్యాధికారి నర్మద తెలిపారు. పోత పాల కంటే తల్లిపాలు తాగితేనే పిల్లలు తెలివిగా బలంగా ఉంటారని, అన్ని పోషకాలు అందించే తల్లిపాలు తాగడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, తల్లిపాలు బిడ్డకు పట్టినట్లయితే తల్లికి రొమ్ము క్యాన్సర్ వ్యాధులు రాకుండా ఉంటుందని తల్లిదండ్రులకు సూచించారు. ఇంతటి విశిష్టత కలిగిన తల్లిపాలు రోజుకు ఎన్నిసార్లు పట్టాలి.. అసలు ముర్రుపాలంటే.. బిడ్డకు పాలు ఎలా పట్టాలి.. తల్లికి పాలు పుష్కలంగా రావాలంటే ఏం తినాలి. ఇలా చాలా రకాల అంశాలపై అందరికీ అవగాహన ఉండదు. అందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఈనెల 7వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లులకు అవగాహన కల్పించనున్నారు. బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లి బిడ్డకు కచ్చితంగా ముర్రుపాలను పట్టాలి. ఎందుకంటే ఆ ముర్రుపాలల్లో మాంసకృత్తులతోపాటు విటమిన్ "ఏ" ఉంటుంది. దీని ద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అంతేకాకుండా సమతుల్యమైన పోషక పదార్థాలు అందుతాయి. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప వేరే పాలు పట్టకూడదు. ఒకవేళ పోత పాలు పట్టించినట్లయితే శ్వాసకోస, అలర్జీ, ఆస్తమా, చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. బిడ్డకు రోజు ఎనిమిది నుంచి తొమ్మిది సార్లు తల్లిపాలు పట్టించాలి.

ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పౌష్టిక ఆహారం అందించాలి. రెండు సంవత్సరాల వరకు క్రమం తప్పకుండా తల్లిపాలు పట్టిం చాలి. అప్పుడే ఎలాంటి వ్యాధులు లేకుండా బిడ్డ ఎదుగుదల సక్రమంగా ఉంటుంది. తల్లికి పాలు పుష్కలంగా రావాలంటే గర్భిణీగా ఉన్నప్పుడు పోషక విలువలు కలిగిన ఆహారం, పాలు, గుడ్లు, చేపలు, తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ప్రతి ఏటా వారోత్సవాలు నిర్వహిస్తున్నాంతల్లి బిడ్డల మధ్య బంధాన్ని పెంపొందించేలా తల్లిపాలు ముద్దు.. పోత పాలు వద్దు అనే నినాదంతో ప్రతి అంగన్వాడి కేంద్రంలో మా సిబ్బందితో కలిసి తల్లులకు అవగాహన కల్పిస్తున్నాము. తల్లిపాల వారోత్సవాలను వారం రోజులు తప్పకుండా నిర్వహించడం జరుగుతుంది. అమ్మ పాల విశిష్టతను తెలిపేలా అవగాహన సమావేశాలు నిర్వహిస్తున్నాము. మా ప్రాజెక్టు పరిధిలో 169 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. మునుగోడు మండలంలో 59 కేంద్రాలు ఉన్నాయి. కచ్చితంగా పాలు, గుడ్లు, బాలామృతం అందిస్తున్నాము. శుభ్రమైన వాతావరణంలో కేంద్రాలను నడిపిస్తున్నాము. ప్రతి బుధవారం క్రమం తప్పకుండా బాలింతలకు ఎగ్ బిర్యానీ అందిస్తున్నాము.




## ఎపిఎం గా బాధ్యతలు స్వీకరించిన జి.భాస్కర్

*మునుగోడు ఆగస్టు 01 ప్రభాత వార్త*



మండల మహిళ సమాఖ్య ఎపిఎం గా జి.భాస్కర్ శుక్రవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో మెదక్ జిల్లా హావేలిగన్పూర్ మండలంలో పని చేసి సాధారణ బదిలీలో భాగంగా వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఏపీఎం దాసరి మైసేశ్వరరావు నల్గొండ జిల్లా కనగల్ మండలానికి బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. స్వయం సహాయక మహిళ సంఘాల సభ్యులు నగదు రహిత లావాదేవీలు పై పూర్తి అవగాహనతో పని చేయాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం సంఘం సభ్యులకు అందేలా చూస్తానన్నారు. సంఘాలకి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తమకు దృష్టికి తీసుకురావాలన్నారు. తదనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏపీఎం ఐకెపి సిబ్బంది శాలువతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు రాధ, సీసీలు శ్రీను, అంజయ్య, శంకర్, మల్లీశ్వరి, అకౌంటెంట్ రాణి, ఆపరేటర్ దుర్గ ఉన్నారు.

# కెజిబివిని సందర్శించిన కాంగ్రెస్ మండల నాయకులు

### పనుల పురోగతి పరిశీలన

*మర్రిగూడ,1ఆగష్టు,ప్రభాతవార్త:*

మర్రిగూడ మండలంలోని కస్తూరిబాగాంధీ గురుకుల విద్యాలయంలో జరుగుతున్న వివిద పనుల పురోగతిని మర్రిగూడ మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రావు, మాజీ జెడ్పీటిసి మేదరి యాదయ్య, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, శివన్నగూడెం నీలకంఠ రామలింగేశ్వర స్వామి గుడి చైర్మన్ రాపోలు గిరి, మునుగోడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బనబోయిన రాముయాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాలలో 46 బాత్‌రూంలు, 9 క్లాస్‌రూంలు, కాంపౌండ్‌వాల్ నిర్మాణం ఎమ్మెల్యే ఆదేశాలమేరకు పూర్తి నిర్మాణం ˇనులు చేయించడం జరిగింద న్నారు. అదేవిదంగా మిషన్ భగీరథ నీటిని కిచెన్‌కు ,విద్యార్థులకోసం ఫిల్టర్ కు అందించడం జరిగిందని వారు వివరించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి, వారు చదువుకోవడానికి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, జంగిలి రవి, మారనేని లుడడయ్య, ఐతపాక జంగయ్య, మాజీ ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం, వెంకటంపేట బాలయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఉడతల కుమార్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు కాకులవరం నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి, మేతరి శంకర్, వద్దే వెంటేష్, ఎస్సీ సెల్ కన్వీనర్ సిర్పంగి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు సలవోజు భిక్షమాచారి, తదితరులు పాల్గొన్నారు.

## అంతంపేటలో సిసి రోడ్ పనులపై స్పష్టత లేదు





*గట్టుప్పల్ ప్రభాత వార్త 1*

మండలంలోని అంతంపేట గ్రామంలో ప్రస్తుతం సీసీ రోడ్ పనులు జరుగుతున్నాయి. అయితే ఈ పనులు ఎవరి ఆధ్వర్యంలో, ఏ శాఖ ద్వారా జరుగుతున్నాయో గ్రామస్థులకు స్పష్టత లేదు. దాంతో పాటు ప్రజలు తిరిగే మెయిన్ బజార్లు, జలమయం అయ్యే లోతట్టు ప్రాంతాలు మాత్రం ఈ పనుల్లో విస్మరించబడుతున్నట్టు తెలుస్తోంది. పనులు ఎన్నికల రాజకీయాలతో ముడిపడి కాకుండా, ప్రజా అవసరాల ఆధారంగా





కొనసాగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వర్షాల సమయంలో చాలా కుటుంబాల ఇళ్ల ముందు నీరు నిలిచిపోయి, చిన్న చెరువులా మారుతుంది. ముఖ్యంగా ప్రధాన బజార్లలో నడవడం కూడా కష్టంగా మారుతుందని స్థానిక యువకుడు నవీన్ మాడుగుల పేర్కొన్నారు. "వానొస్తే మా ఇంటి ముందు చెరువు తయారవుతుంది. సీసీ రోడ్లు వేయడంలో ప్రాధాన్యత ప్రజలకు ఉపయోగపడే మార్గాలకు ఇవ్వాలి. దయచేసి ఈ విషయాన్ని రాజకీయ కోణంలో కాకుండా, సామాన్య ప్రజల అవసరంగా చూడండి," అంటూ ఆయన కోరారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించి పనులను పారదర్శకంగా నిర్వహించాలి. ముఖ్యంగా ప్రజల నిత్య జీవితంలో కీలకంగా ఉండే మార్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

*చండూరు,1ఆగష్టు,ప్రభాతవార్త:*

గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని చండూరు మున్సిపల్ కమీషనర్ ఎస్.మల్లేశం అన్నారు. రెండు సంవత్సరములవరకు ప్రతి నెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల విలువల చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మాజిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు గత సంవత్సరం జనవరి 1న ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ" కార్యక్రమం శుక్రవారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలో 20వ నెల సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమీషనర్ మల్లేశం హాజరై మాట్లాడుతూ నాలుగు పైసలు సంపాదిస్తే





అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తన కళ్లముందు పేదరికందతో అల్లాడుతున్నవారికి ఆసరాగా ఉండాలనే ధ్యేయంతో డా.కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. మానవసేవయే మాధవ సేవఅని ,నిరుపేదలకు సేవచేస్తే భగవంతుడికి సేవ చేసినట్లు అని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువమందికి సేవచేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో మరినిన సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు. కోడి శ్రీనివాసులును ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఆర్థికంగా ఉన్న మరికొందరు ముందుకువచ్చి నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మాజిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు, మున్సిపాలిటీ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ అరవింద్‌రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్‌దారుల సన్నాహక సదస్సు

*మర్రిగూడ,1ఆగష్టు,ప్రభాతవార్త:*

మిర్యాలగూడ చేయూత పెన్షన్ దారుల నల్లగొండ జిల్లా సన్నాహక సదస్సుకు శుక్రవారం మర్రిగూడ మండల వికలాంగుల హక్కుల పోరాటసమితి అధ్యక్షులు మేతరి రాములు, ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా తిరుమలేష్‌ల ఆధ్వర్యంలో 30మంది కలాంగులతో ప్రారంభించారు. ఈ సదస్సులో గుంట దశరథపూలే, కావేరి, మణికుంట్ల రమేష్, పొన్నం ఆంజనేయులు, సిలువేరు సత్తయ్య, ఎడ్ల జంగయ్య, మాతంగి ముత్తయ్య, కాటగోని నగేష్ ,లప్పంగి మహేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణమూర్తి వర్ధంతి

*గట్టుప్పల్,1ఆగష్టు,ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధపోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి అలియాస్ రాగన్న వర్ధంతి మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాగన్న జీవితం ప్రజలకోసం సాగిన నిరంతరం పోరాటమని, ఆయన బాటలో నడవడవల్లనే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ నాయకులు యువత ఆలోచనల్లో విప్లవ మార్గాన్ని నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు కర్నాటి వెంకటేశం, కర్నాటి యాదగిరి, రైతుసంఘం నాయకులు మునుకు బుచ్చిరెడ్డి, సిఐటియు నాయకులు ఖమ్మం రాములు, పసుపుల చెన్నయ్య, దుబ్బాక శంకరయ్య, ఖమ్మం యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం విజయవంతం చేయాలి

### చిట్యాల మండల అధ్యక్షుడు పీక వెంకన్న పిలుపు

**చిట్యాల రూరల్, ఆగస్టు 01, ప్రభాతవార్త :** గత పదకొండేళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్య క్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 3న చేపట్టనున్న మహాసంపర్క్ అభియాన్ లో భాగంగా"ఇంటింటికీ బీజేపీ - ఇంటింటికీ బూత్ అధ్యక్షుడు" కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో విజయవంతం చేయాలని చిట్యాల మండల బీజేపీ అధ్యక్షుడు పీక వెంకన్న అన్నారు. శుక్రవారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో జరిగిన గ్రామస్థాయి బీజేపీ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యుల అభ్యున్నతికి అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. వాటి ఫలితాలు ప్రజలకు నేరుగా వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని సూచించారు. అదే విధంగా వెలిమినేడులో ఇటీవల జరిగిన యూరియా అక్రమ రవాణాపై ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రామ బూత్ అధ్యక్షులు మైల పరమేష్, రాచకొండ నరేష్,



మండల ప్రధాన కార్యదర్శి గరిషె నరేష్, నాయకులు కామాటి సురేష్, చెరుకు ప్రవీణ్, గరిషె ఎల్లయ్య, గరిషె శ్రీనివాస్, గోపగోని అంజయ్య, గంజి నర్సింహ్మ, నీల నరసింహ, నార్సింగ్ వెంకటేశం, రాచకొండ మల్లేష్, సగ్గాల రమేష్, గరిషె లింగస్వామి, అన్నెబోయిన సైదులు, బాలగోని నాగార్జున, కళ్లెం రమేష్, కంకల మహేష్, గరిషె రామకృష్ణ, పైళ్ల సాయిగణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు రేషన్ కార్డులను మంజూరు చేసింది

### తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు



**శాలిగౌరారం. ప్రభాతవార్త. ఆగస్టు 01** శుక్రవారం నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండల కేంద్రంలోని సిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నదని, అంతేకాక రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తున్నదని ,గత ప్రభుత్వం 10 సంవత్స రాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని,తమ ప్రభుత్వం నీరు పేదలకు నూతన రేషన్ కార్డులు ఇస్తున్నదని చెప్పారు. శాలిగౌరారం మండలం లో ఇప్పటివరకు కొత్తగా 2017 రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, 9806 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్చినట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి మాట్లాడారు. శాలిగౌరారం తహసిల్దార్, ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## లా, ఫార్మసీ కాలేజీల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలి




**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు I** మహాత్మాగాంధీ యూనివర్సిటీలో లా కళాశాల, ఫార్మసీ కాలేజీలను తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బిఆర్ఎస్‌వి విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్.ప్రతీ సమీక్షా సమావేశంలో యూనివర్సిటీ లో వాగ్దానాలకు పరిమితమై కాలేజీల ఏర్పాటుపై మాటలు ఇచ్చిన ప్రభుత్వం,ఇప్పటికీ అమలు దిశగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం హామీలు కాదు అమలే అసలైన న్యాయం అని. తెలంగాణ యూనివర్సిటీకి బీటెక్ కాలేజీ మంజూరు చేసిన ప్రభుత్వం, నల్గొండ విద్యార్థులపై ఎందుకు వివక్ష చూపుతోంది అని ప్రశ్నించారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం లా, ఫార్మసీ కాలేజీలు అందుబాటులోకి తేవాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాల నాయకులు ఆమరణ నిరాహారదీక్షకు దిగుతారని ఆయన హెచ్చరించారు.నల్గొండ జిల్లా విద్యార్థులు ఎటువంటి అవమానాన్ని తట్టుకునే స్థితిలో లేరని లా,ఫార్మసీ కాలేజీల ఏర్పాటు అనేది కేవలం అభివృద్ధే కాదు, విద్యార్థుల భవిష్యత్‌కు న్యాయ పోరాటం అని ఆయన స్పష్టం చేశారు.

## గురుకుల పాఠశాల తనిఖీ

*డిండి, ఆగష్టు 1, ప్రభాతవార్త,*



డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం రోజున తహసిల్దార్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ సందర్శించి కిచెన్, డైనింగ్ రూమ్,స్టోర్ రూమ్, వాష్ ఏరియాను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన బియ్యం నాణ్యత, నిత్యావసర సరుకుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి హరికృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్ వీరబాబు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసచారి, ఏఎన్ఎం రుక్సానా, ప్రిన్సిపల్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.యస్.యస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ గా బుచ్చయ్య

*డిండి, ఆగష్టు 1, ప్రభాతవార్త,*



నల్గొండ జిల్లా డిండి మండలం లోని స్థానిక తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల, కళాశాలలో నూతన ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గా చింత బిచ్చయ్య నియామకమయ్యారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డి. నారాయణరెడ్డి, అధ్యాప కులు, ఉపాధ్యాయులు, ప్రోగ్రాం ఆఫీసర్ చింత బిచ్చయ్యకు అభినందనలు తెలియజేశారు.

## నేడు బిఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ అతార్ సింగ్ రాక

*కట్టంగూర్,ఆగష్టు 1, ప్రభాతవార్త,*



ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో భాగంగా శనివారం సూర్యాపేటకు బిఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ అతార్ సింగ్ రానున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ జోనల్ కోఆర్డినేటర్ కత్తుల కాన్షీరామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి బియస్ బిఎస్పీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలకాలని ఆయన కోరారు.




## నోముల గ్రామంలో పింఛన్లను దోచుకుంటున్న బిపిఎం అధికారి


*ప్రభాతవార్త నకిరేకల్ జులై 1*



నకిరేకల్ మండలం నోముల గ్రామంలో పక్కా దొంగతనపు పద్ధతిలో పింఛన్లు పంపిణీ అవుతున్నాయి, గ్రామంలో పోస్టాఫీస్‌కు సంబంధించి బాధ్యతలు నిర్వర్తిస్తున్న బిపిఎం వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు రావాల్సిన నెలసరి పింఛన్ రూ.2016 ఇవ్వకుండా, కేవలం రూ.2010 మాత్రమే చెల్లిస్తున్నారు. ఇలా ప్రతి ఒక్కరికి రూ.6 చొప్పున కోత పెట్టి పింఛన్ దారులకు రావాల్సిన మొత్తాన్ని స్వాహా చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికేచాలాకాలంగాఈపు విధానం కొనసాగు తుందంటూ పలువురు పింఛన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, నెల నెల జీతం తీసుకుంటూ పింఛన్దారుల పైసలు నొక్కేస్తు ఇలా వ్యవహరిస్తే బీదవారికి న్యాయంఎక్కడ దొరుకుతుందంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు, తక్షణమే అధికారులు స్పందించి, బిపిఎంపైచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా పుష్పాభిషేకం కార్యక్రమం

*చిట్యాల, ఆగస్టు 1, ప్రభాతవార్త*



శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా స్థానిక కనకదుర్గ దేవాలయంలో అమ్మ వారికి పుష్పాభిషేకం కార్య క్రమం ఘనంగా నిర్వ హించారు. ఉదయం నుండి భక్తులు, మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ చైర్మన్ మారగొని ఆంజ నేయులు గౌడ్, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణ మూర్తి, రుద్రారం లింగయ్య, జిట్టా సాయిలు వేలుపల్లి వెంకటేశ్వర్లు, బొబ్బల పాండు రెడ్డి, శివకోటి యాదగిరి, బొబ్బల రాంరెడ్డి, బుస శ్రీనివాస్, బాదం బిక్షపతి, బోడ స్వామి, జిట్ట మల్లేష్, మూడ వేణు, రేగొండ వేణుమాధవ్, మూడ వెంకటాద్రి, పందిరి గీత, పందిరి అరుణ, వేలుపల్లి సంధ్యారాణి, వాసా రాధా, మంజుల, మందడి హేమలత, సుజాత, మంజుల కవిత, వేలుపల్లి నాగమ్మ, సుజాత, దేవి, పుష్పలత, రజిత, శివకోటి లక్షి, బోనాల పద్మ, బుస లక్ష్మి, శివకోటి లలిత, తదితరులున్నారు.

## యువ చైతన్య యాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

### డివైఎఫ్ఐ చిట్యాల మండల అధ్యక్షుడు పంది నరేష్

**చిట్యాల రూరల్, ఆగస్టు 01, ప్రభాతవార్త :** గంజాయి, డ్రగ్స్ వద్దు.. ఆరోగ్యమే ముద్దు, ఆన్లైన్ బెట్టింగ్ వద్దు.. మన కుటుంబమే ముద్దు అనే నినాదంతో గత నెల 24న నకిరేకల్ లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన యువ చైతన్య సైకిల్ యాత్ర నేడు (శనివారం) మిర్యాలగూడ పట్టణంలో ముగియనుంది. ఈ సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభకు యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు పంది నరేష్ పిలుపునిచ్చారు.

# నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

సిఐటియు

*నల్గొండ టౌన్ ఆగస్టు 01, ప్రభాతవార్త:*



భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 50 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు శుక్రవారం దొడ్డి కొమురయ్య భవన్లో రాడ్ బైండింగ్ బ్యాచ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో 18 రకాల కార్మికులు పనిచేస్తున్నారని వారికి ప్రభుత్వం అనేక సంవత్సరాల కార్మికుల పోరాట ఫలితంగా ఏర్పాటుచేసిన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు రావలసిన సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు నిరక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు లేబర్ ఆఫీసులో అధికారులు ఉద్యోగుల పోస్టులు ఖాళీలు ఉండడం ద్వారా కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలు సకాలంలో అందడం లేదని అన్నారు వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు సంక్షేమ బోర్డు ద్వారా 50 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ నెలకు 9000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రమాద బీమా ఆరు లక్షల నుండి పది లక్షలకు పెంచాలని వివాహ ప్రసూతి కానుకలు 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు కార్మికుల పిల్లల విద్యాభివృద్ధి కోసం స్కాలర్షిప్లు ఇవ్వాలని కార్మికులకు బైకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు బ్యాచ్ వర్కర్ల కూలి రేట్లు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచుకోవడానికి సంఘటితంగా ఏర్పడి యూనియన్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు తాడోజు నాగాచారి రాజు, కార్యదర్శి కారం స్వామి, కోశాధికారి సింగం పిచ్చయ్య, ఉపాధ్యక్షులు తిరుపారి సైదులు, సహాయ కార్యదర్శి మేడిశెట్టి సతీష్, కార్యవర్గ సభ్యులు కత్తుల శంకర్, కొత్తపెల్లి గోవిందు, సతీష్, దోరేపల్లి సైదులు చింత అనిల్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సలివోజు సైదాచారి, అద్దంకి నరసింహ, ఎస్కే మదర్, నాగేంద్ర చారి, మహమ్మద్, రాజేష్, కత్తుల అంబేద్కర్ పాల్గొన్నారు

# గురుకులంలో వీధి కుక్కల నడుమ విద్యార్థిల భోజనాలు

*డిండి, ఆగష్టు 1, ప్రభాతవార్త,*





సాంఘిక సంక్షేమ గురుకులం సెక్రెటరీ అలుగు వర్షిణి వివాదాస్పదం వాక్యాలు విద్యార్థులను తమ పనులు చేసుకోవాలని మాట్లాడు తూనే. టాయిలెట్లు బాత్రూంలో కడుకోవాలని వివాదాస్పదమైన వాక్యాలు మాట్లా డడం జరిగింది. సంఘటన మరువకముందే నల్లగొండ జిల్లా గుండ్లపల్లి మండలం ఎస్సి గురుకులంలో తల్లిదండ్రులకి అనుమతిలేని చోట వీధికుక్కల నదుమున నీళ్లచారు, ఉదికి ఉడకని పప్పు కనీసం క్యారెట్ కూర గెంటడు కూడా వేయకుండా విద్యార్థులు భోజనం చేసే స్థితిలో ఉన్నారా అంటే లేరనే చెప్పాలి. దానికి తోడు భోజనంచేసే హాలులో స్వైరవిహారం చేస్తూ వీధికుక్కల కాచుకొని, ఎక్కకాటుకు బలిఅవుతామోని భయం భయంతో శూనకానడుమన భోజనంచేయాలంటే గుండెను అరిచేతిలో పెట్టుకొని ప్రతిరోజు భోజనం చేయాల్సిన దుస్థితి ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్ శిరీష తీరు అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుందని చెప్పాలి. డిండి మండలం పరిధిలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల జూనియర్ కళాశాలలో విద్యార్థుల జీవితాలతో చెల గాటలు అడుతున్న గురుకుల పాఠశాలలు కుక్కల మధ్య భోజ నాలు సమస్యలకు చిరునామాగా మారింది కార్పొరేట్ బడులలో లక్షలు పోసి చదివించలేక గురుకులాల్లో చేర్పిస్తే విద్యార్థుల జీవితా లకు గ్యారెంటీ లేకుండా పోయింది విద్యార్థుల తల్లి దండ్రులు వాపోతున్నారు. శుభ్రతను పాటించకపోవడం వల్ల విష జ్వరాలు ఫుడ్ పాయిజన్లు అవుతున్నా శుభ్రత పై దృష్టి పెట్టని పాఠశాల ప్రిన్సిపాల్ అరకొరగా వడ్డిస్తున్న కూరలు విద్యార్థులకు పెట్టవల సిన మెనూను పాటించక పోవడం వారికి పెట్టవలసిన కనీస మోతాదు కూడా పెట్టకపోవడం పాఠశాల అవరణలో ఏరులై పారుతున్న డ్రైనేజీ పట్టించుకోని ప్రిన్సిపాల్, కుక్కల మధ్య భోజనాలు చేయాల్సి న పరిస్థితి వస్తుంది. విద్యార్థులు అరి చేతిలో ప్రాణాలు పెట్టుకుని ఉండాల్సి న పరిస్థితి నెలకొంటుంది. సోషల్ వెల్ఫేర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ ఆవరణలో డైనింగ్ హాల్లోనే కుక్కలు తిరుగుతూ విద్యార్థు లను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి. డైనింగ్ హాల్ పక్కనే ఏరులై పారుతున్న డ్రైనేజీ పారుతూ దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తున్న నిరక్ష్యంల్లో చేస్తున్న ప్రిన్సిపాల్ శిరీష, డిండి సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ పైన పాటారం లోనలొటారం అన్నట్టు నిర్వహిస్తున్న తీరు విద్యార్థుల తల్లిదండ్రులకు లేదా విద్యార్థి సంఘాల నాయకులకు సామాజిక స్పృహ ఉన్న వ్యక్తులకు కఠినమైన షరతులతో సాంఘిక సంక్షేమ డిండి గురుకులాన్ని నడిపిస్తున్నట్టు ప్రలోభాలు సృష్టిస్తూ. లోపట వ్యవహార మాత్రం దానికి భిన్నంగా ఉందని అర్థమవుతుంది. వీధి కుక్కల నడుమన విద్యార్థుల భోజనం డ్రైనేజీ ఏరులై పారుతూ ఉన్న పట్టించుకోకుండా విద్యా ర్థులను మాత్రం భయభంత్రులకు గురిచేస్తున్న తీరును ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురికావాల్సి ందే, తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఎలాగైనా అరికట్టాలని రాష్ట్ర ప్రజా ప్రతినిధులు తలలు పట్టుకుంటుంటే మరోపక్క ఇలాంటి ప్రిన్సిపాల్ మరెందరో విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఏదేమైనా డిండి సాంఘిక సంక్షేమ గురుకులంలో జరిగే ఈతీరుపై సంబంధిత అధికారులు తక్షణమే ప్రధాన ఉపాధ్యాయులు శిరీషపై శరవేగంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# నాగార్జునసాగర్ సందర్శికులకు పోలీస్ వారి విజ్ఞప్తి

**వరద ప్రవాహం కారణంగా కృష్ణా నదిలో స్థానాలు పూర్తిగా నిషేధం.**

**వాహనదారులు అతివేగం ప్రమాదాలకు దారితీస్తుంది**

**పర్యాటకులు వాహనాలను రోడ్లపై నిలపరాదు**

**సాగర్ సిఐ శ్రీను నాయక్**



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు ।** నాగార్జునసాగర్ ను సందర్శనకు వస్తున్న పర్యాటకులకు ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి,కృష్ణానదిలో భారీగా వరద ప్రవాహం వస్తున్న నేపథ్యంలో నదిలో స్థానాలను నిషేధించడం జరిగింది నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ అన్నారు,శుక్రవారం సాగర్ సిఐ ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం సాగర్ ను సందర్శించేందుకు వస్తున్న పర్యాటకులకు,వాహనాలను రోడ్లపై నిలపరాదు,ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా,తమ వాహనాలను పోలీస్ వారు నిర్దేశించిన పార్కింగ్ స్థలంలో వాహనాలు నిల్పవలెను,కృష్ణా నది ప్రాజెక్టు,భారీగా వరద ప్రవాహం కొనసాగుతున్నంతో,నది పరిసర ప్రాంతాలలో నదిలోకి దిగి ఈత కొట్టడం,పూర్తిగా నిషేధించబడింది, పర్యాటకులు వాహనాలు,అతివేగంగా నడపడం వలన ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉంది,సాగర్ రహదారులు పూర్తిగా ఘాట్ రోడ్డు లు ఉండడంతో వాహన దారులు అత్యంత జాగ్రత్తతో వాహనాలను నడపవలెను,పర్యాటకులు మద్యం తాగి వాహనాలు నడపకూడదు, నాగార్జునసాగర్ డ్యామ్పై భద్రత కారణంగా సందర్శకుల రద్దీ అధికంగా ఉన్నందున భద్రతా పరంగా ఎర్త్ డ్యామ్ మరియు మెయిన్ డ్యామ్పైకి ప్రవేశించడం పూర్తిగా నిషేధించబడినది. సందర్శకులు ఈ విషయాన్ని గమనించి సహకరించవలెను. వ్యక్తిగత వస్తువుల సంరక్షణ:సందర్శకుల సంఖ్య అధికంగా ఉండడం వలన యాత్రికులు తమ నగదు,విలువైన వస్తువులు వారే జాగ్రత్తగా పట్టుకోవాలని ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా పోలీసు అధికారుల సూచనలు పాటిస్తూ యాత్రను కొనసాగించవలెను. పోలీస్ వారి సూచనలను అధికమిస్తే పోలీసు శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నల్లగొండ వార్త

# శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేశ్వర దేవస్థానంలో భక్తుల ప్రత్యేక పూజలు


*దేవరకొండ, ఆగస్టు 01, ప్రభాతవార్త:*



పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం ఆలయ కమిటీ నిర్వాహకులు , భక్తులు ఉదయం దేవాలయానికి అధిక సంఖ్యలో తరలివచ్చి మహాగణపతి, శ్రీ భవాని మృత్యుంజయేశ్వర దుర్గామాత అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో అంగరంగ వైభవంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, ఒడిబియ్యం, వరలక్ష్మి వ్రతములు, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు మహిళలచే ఘనంగా వేదమంత్రాలతో విజయవంతంగా జరిగాయి.భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం శ్రావణమాసం ఐదో శుక్రవారం దేవస్థానంలో ఘనంగా పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ తెలిపారు. పూజా కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు వనం జగదీశ్వర్, కార్యదర్శి మణిదీప్, కోశాధికారి చేరుపల్లి ఎల్లయ్య, చిలువేరు చంద్రమోళి, మాకం చంద్రమోళి, చిలుకూరి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, హరిబాబు, పూజారి రవికుమార్, శైలజ, విజయలక్ష్మి, సుజాత, జయలక్ష్మి, ముత్తమ్మ, యాదమ్మ, మాధవి, విజయ, మాధవి, యదేశ్వరి, శివ పార్వతి, మానస, భక్తులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామంలో సాంస్కృతిక కళా ప్రదర్శన

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 1:*



కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల అనుసారం, జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రభుత్వ సంక్షేమ పథకాలు విద్య, వైద్యం ఆరోగ్యము, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం తెలంగాణ సాంస్కృతిక కళాకారుల బృందం నల్లగొండ జిల్లా వారితో కళా ప్రదర్శన ద్వారా తెలియ జేశారు. ఇట్టి సాంస్కృతిక కళా ప్రదర్శనలో కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రియాజ్ , ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ , భీమనపాటి శివారెడ్డి, నర్సింగ్ నాగయ్య, సాంస్కృతిక బృంద సభ్యులు బందెల మల్లిక, బచ్చలకూరి శ్రీనివాస్, కత్తుల శంకర్, నాగిళ్ల కొండల్, మోగుదాల సైదమ్మ, కొత్తపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానము

*నిడమనూరు ప్రభాతవార్త ఆగస్టు 1*

మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీ కోసము దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ బూరుగు నిర్మల ప్రకటనలో తెలిపారు. నిడమనూరు ఆదర్శ పాఠశాలలోని ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మిగిలిన సీట్లను భర్తీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆరో తరగతిలో 34, సీట్లు, ఏడవ తరగతిలో 05 ఐదు సీట్లు, 8వ తరగతిలో 14 సీట్లు 9 వ తరగతిలో17 సీట్లు ఇంటర్ మొదటి సంవత్సరంలో విభాగంలో12 సీట్లు ఎంపీసీ విభాగంలో03 సీట్లు, బైపిసి లో 5 ఐదు సీట్లు ఖాళీగా ఉన్న ఇట్లు ఆమె తెలిపారు.

# నిరుపేదల చేయూత పెన్షన్ పెంచేంతవరకు ఉద్యమిస్తా

హుజూర్‌నగర్ టౌన్,ఆగస్టు 1,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో చేయూత పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచేంతవరకు ఉద్యమిస్తా నని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్య క్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని లక్ష్మీనరసింహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో చేయూత పింఛన్ లబ్ధిదారుల, మహాజన సోషలిస్ట్ పార్టీ ల ఆధ్వర్యంలో నిర్వహించి న సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు, వితంతులు ఇతర పింఛన్‌దారుల సమస్యలపై ఏ రాజకీయ పార్టీ పోరాడనప్పటికీ 2007 నుంచి తాను పోరాడుతున్నానన్నారు. నేను కూడా పింఛన్ దారుల కుటుంబానికి చెందిన వాడినని



వారి సమస్యలు తనకు బాగా తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాల్లో చేయూత పింఛన్ దారుల సభల ద్వారా వారిని వారిని చైతన్యపరిచి ఈనెల 13న హైదరాబాదులో భారీ బహిరంగ సభను నిర్వహించి ఆ సభ ద్వారా ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేయనున్నామన్నారు. ఈ సభకు అన్ని రకాల పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు విహెచ్పిఎస్ జాతీయ కార్యదర్శి చింతా సతీష్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో వీహెచ్పీఎస్ జిల్లా ఇన్చార్జి గడ్డం కాశి, ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రపొగు సురేష్ మాదిగ, బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఏపూరి రాజు మాదిగ, బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, ఒగ్గు విశాఖ, చింతిరాల నాగయ్య మాదిగ, మంద నాగరాజు మాదిగ, సోంపొంగు రవీంద్ర మాదిగ, మీసాల శరత్, మంద వెంకటేశ్వర్లు, గుండెపొంగు బాబు, ఇందిరాల పిచ్చయ్య, పొనుగుపాటి లక్ష్మణరావు, రూపరాణి వీరలక్ష్మి, ప్రశాంతి, వికలాంగ , ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

మఠంపల్లి,ఆగస్టు 01, ప్రభాతవార్త:

జిల్లాలో గిరిజన, గిరిజనేతర పేద రైతులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తరతరాలుగా గుట్టలను చెట్లను బాగు చేసుకొని పంటలు పండించుకుంటున్న పోడు భూములకు ప్రభుత్వాలు పట్టాలిస్తామని ఎప్పటికప్పుడు చెప్తూనే కాలయాపన చేస్తున్నారని, వెంటనే పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వేలాది ఎకరాల భూముల్లో పేదలు సాగు చేసుకుంటున్నారన్నారు. మండలంలో వందలాది మంది గిరిజనులు ఎకరం, రెండెకరాలు సాగు చేసుకుంటున్నారని, అందరికీ పట్టాలిస్తామని కొందరికే పట్టాలి ఇవ్వడం సరైన కాదన్నారు. వానకాల సీజన్ ప్రారంభమైందని ముమ్మరంగా నాట్లు వేస్తున్నారని, రైతులకు సరిపడా అడుగు ముందు, యూరియా అందుబాటులో ఉంచాలన్నారు. యూరియా కృత్రిమ కొరత కల్పిస్తే రైతాంగనుండి వ్యతిరేకత తప్పదన్నారు. వేసంగిలో ఐకెపి కేంద్రాలకు వేసిన ధాన్యానికి బోనస్ పూర్తిగా అందించాల న్నారు. ఇంకా కొందరికి రుణమాఫీ, రైతుబంధు అందలేదని వారందరికీ సాంకేతిక కారణాలను తొలగించి అమలు చేయాలన్నారు.



ఈసమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు వట్టేపు సైదులు, పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శిలు మాలోత్ బాలు నాయక్, పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను, రైతు సంఘం జిల్లా నాయకులు రేపాకల మురళి, శీలం వెంకన్న, మండల కమిటీ సభ్యులు తిరుపయ్య, భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా :



మునగాల ఆగస్టు 1 ప్రభాతవా ర్త

మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం ముకుందాపురం గ్రామంలో 2 కోట్ల 80లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన 33/11 సబ్ స్టేషన్ ను మునగాల గ్రామ శివారులోని సాగర్ ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటరీ నందు స్విచ్ ఆన్ చేసి సాగునీళ్లు విడుదల చేశారు. మండల కేంద్రంలో సామాజిక కార్యకర్త గంధం సైదులు సొంత నిధులతో ఏర్పాటు చేసిన



ఉచిత మంచినీటి పథకాన్ని ఆమె ప్రారంభించారు. గత రెండు నెలలుగా ఎగువన రాష్ట్రాలలో వర్షాలు సకాలంలో కురవడంతో నాగార్జునసాగర్ కు పెద్ద ఎత్తున వరద జలాలు రావడంతో రైతులకు సాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీళ్ళ అందించేందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్యలు చేపట్టారని అని అన్నారు. ఆయన చొరవతో నేడు ముక్త్యాల బ్రాంచ్ కెనాల్కు సాగునీలు విడుదల చేసుకోవడం సంతోషక రమని తెలిపారు, మండలంలో లో వోల్టేజీ శాశ్వత పరిష్కారానికి తాను నూతన సబ్స్టేషన్ల ఏర్పాటు చేసి కృషి చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్రావు, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, విద్యుత్ శాఖ డిఈ వెంకట కృష్ణయ్య, నీటిపారుదల శాఖ డీఈ స్వప్న, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు, బార్ సోషల్ అధ్యక్షులు చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరపమ్మ సుధీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, ఉప్పుల జానకి రెడ్డి, వివిధ శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలి



గరిడేపల్లి, ఆగస్ట్ 1, ప్రభాతవార్త :

ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ఎస్బిఐ ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఎస్బిఐ ఆర్ఎం అనిల్ కుమార్ కోరారు. గడ్డిపల్లి అరబిందో పాఠశాలలో ఎస్బిఐ శుక్రవారం నిర్వహించిన జన సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జన్ ధన్ ఎకౌంట్ తీసుకువటం ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. దీంతోపాటు ప్రతి ఒక్కరూ ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని కోరారు. ఏదైనా ప్రమాదం జరిగితే వీటితో వచ్చే ప్రమాద భీమా తో కుటుంబ సభ్యులకు ఆర్థిక సహకారం అందుతుందన్నారు. ఆడ పిల్లల కోసం ప్రత్యేకంగా ప్రధాన మంత్రి సుకన్య సమృద్ధి యోజన పథకం కొరకు కనీసం నెలకు 1000 రూపాయలు చెల్లిస్తే ఆ డబ్బు పై చదువులకు, వివాహ ఖర్చులకు ఉపయోగపడుతుందన్నారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన స్కీమ్ క్రింద నామిని షేక్ సైదులు కి 2లక్షల భీమా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎ.నాగేశ్వర్ రావు, ఎల్ డి ఎం వెంకట నాగప్రసాద్, సిఎంఎఫ్ఐ ప్రమోద్, ఎఫ్ఐ మూర్తి, గేయం సిసి సూర్యాపేట మేనేజర్ కే సుకుమార్, ఎస్బిఐ మేనేజర్ హరిప్రసాద్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ పల్లి శ్రవణ్ కుమార్, గోపి, రాంబాబు, కౌన్సిలర్స్ ప్రసన్న, అశోక్, వెంకట్, గడ్డిపల్లి ఎస్బిఐ సిఎస్పి శ్రీను, పాల్గొన్నారు.

# రసూల్ కుటుంబానికి ఆర్థిక సాయం

హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :

పట్టణంలోని 10 వ వాడికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్య కర్త బాల సైదా తండ్రి ఎస్కె రసూల్ అనారోగ్యంతో మృతిచెందగా ఆయ న దశదినకర్మ నిర్వహించేందుకు టిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు ములకలపల్లి రాంబాబు 25 కేజీ ల బియ్యంను శుక్రవారం కుటుంబ సభ్యులకు అందించారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గోబ్బి రాము కస్తాల రామకృష్ణ, కస్తాల కృష్ణ, మేరిగా సాయి, నాయ కులు పాల్గొన్నారు

# దేవాలయ అభివృద్ధికి రూ లక్ష విరాళం.

కోదాడ, ఆగస్టు 1, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎర్రవరం బాల ఉగ్ర నరసింహ స్వామి దేవాలయానికి ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు రాణి దంపతుల కుమార్తె జాహ్నవి హేమంత్ శుక్రవారం ఒక లక్ష రూపాయలను విరాళంగా దేవాలయ చైర్మన్ నల్లజాల జగన్నాథంకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తన కుమార్తెకు అమెరికాలో ఉద్యోగం లభించిన సందర్భంగా దేవాలయ అభివృద్ధికి విరాళాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోపూరి సుబ్బారావు, మణి, నల్లజాల గోవర్ధన్, జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ సంబరాలు

అనంతగిరి ఆగష్టు 01 ప్రభాత వార్త:

మండల వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ సంబరాలు అంబరాన్ని అంటాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు స్థానిక అధికారులతో కలిసి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణి చేశారు. గత 10సంవత్సరాల బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలు ఒక్క రేషన్ కార్డుకు కూడా నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. నూతన రేషన్ కార్డులు అందుకున్న నిరుపేదలకు నెల నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం లభిస్తాయని, ఆ కుటుంబానికి రేషన్ కార్డులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం నిరుపేదల కోసమే పని చేస్తుందని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులంతా ప్రజా ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# టిబి రహిత సమాజ సాధనే లక్ష్యం

గరిడేపల్లి, ఆగస్ట్ 1, ప్రభాతవార్త :



టిబి రహిత సమాజ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని గరిడేపల్లి వైద్యాధికారి డాక్టర్ వి నరేష్ కోరారు. మండలంలోని రంగాపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన టిబిఏసి ఎఫ్ క్యాంపు లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు జ్వరం, రెండు వారాల నుంచి దగ్గు బరువు తగ్గటం తగ్గినప్పుడు రక్తపు చారికలు పడటం వంటి లక్షణాలు ఉన్నట్లయితే తెమడ పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ఇటువంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు తెమడ పరీక్ష చేయించుకోవాలని కోరారు. వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు. దీంతోపాటు ఆరు నెలలకు 6 పోషకాహార కిట్టులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ని పిల్లలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ప్రతి సీజన్లో అందరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. విద్యార్థులకు చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి అశోక్, ఎస్ టి ఎస్ మమత, ఎల్ టి ఉపేందర్, ఏఎన్ఎం సైదమ్మ, ఆశా వర్కర్లు ప్రమీల పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం

హుజూర్‌నగర్ టౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :



ఆగస్టు 1 నుంచి 8 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్స వాల్లో భాగం గా శుక్రవారం హుజూర్‌నగర్ సిడిపిఓ వెంకట లక్ష్మి, డాక్టర్ వనజ లు స్థానిక ఏరియా ఆసుపత్రిలో తల్లిపాల ప్రా ముఖ్యత తో పాటు గర్భిణీ, బాలింత లు తీసుకోవాల్సి న జాగ్రత్తలు వివరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పుట్టిన నవజాత శిశువు గంట లోపు తల్లి ముర్రు పాలు అందించడం వల్ల ఎంతో ఆరోగ్యం, ఉపయోగముంటుందని తెలిపారు. మూడవ త్రైమా సికం లో తీసుకోవాల్సి న జాగ్రత్తలు ఆరోగ్య పరీక్షల గురించి వివరించారు. అనంతరం ఆసుపత్రి లోని గర్భిణి, బాలింతల కి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రి డాక్టర్స్ రజిని, సింధు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సోమమ్మ, వసంత లక్ష్మి, సునీత, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ వై రాజేష్, అంగన్వాడీ టీచర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# లక్ష్యసాధన దిశలో విజ్ఞాన సందర్శనలు ఉపకరిస్తాయి

త్రిపురారం. ప్రభాతవార్త:
విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాల కి ఎదగాలనే నిర్దేశిత లక్ష్యసాధనలో ఉపాధ్యాయులు చూపిన మార్గమే కాకుండా క్రమశిక్షణ పట్టుదలతో వాటిని సాధించేందుకు కృషి కి విజ్ఞానమంతమైన సందర్శనలు ఎంతో ఉపకరిస్తాయని ఆల్ఫా పాఠశాల ప్రిన్సిపా ల్ ఎం ఏ సలీం అన్నారు. పాఠశాలలోని 9, 10వ తరగతి విద్యార్థులు విజ్ఞాన సందర్శనలో భాగంగా హైదరాబాదులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సందర్శించి న అనంతరంవారి అనుభవాలను పంచుకుంటూ శుక్రవారం స్థానికంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యా ప్రమాణాలను అలవర్చుకునేందుకు వారిని చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా వారికి ప్రేరణ, నిర్దిష్టమైన ప్రణాళికల అమలు దిశగా పాఠశాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతి గడించిన ఐఐటీ ల సందర్శన ఎంతో దోహదపడుతుందన్నారు. వీటివల్ల విద్యా ప్రమాణాల పెరుగుతో పాటు ఆధునిక సాంకేతికతతో కూడిన విద్యను అందించే ఐఐటీలలో ప్రవేశ పొందేందుకు అక్కడి తరగతి గదులు, పరిశోధన ప్రయోగశాలలు, ఇన్నోవేషన్ హబ్, విద్యార్థుల కు మానసికోల్లాసం కలిగించే వసతిగృహాలు, అందులో అందిస్తున్న సౌకర్యాలు, విద్యా విధానం వాతావరణం తదితరుములపై విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించామన్నారు. ఐఐటి సాధనలో భాగంగా జేఈఈ ప్రధాన, జేఈఈ అడ్వాన్స్ పరీక్షల నిర్వాహ ణ వాటి ప్రాముఖ్యత తదితర పలు అంశములపై విద్యార్థుల్లో నెలకొన్న సందేహాల నివృత్తి కొరకు అధ్యాపకులతో ముఖాముఖి, ఐఐటీ తర్వాత వచ్చే అవకాశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ఐఐటీ హైదరాబాద్ ఆర్టీసీ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ కు తెలిపారు. విద్యార్థులకు వినోదం విజ్ఞానమంతమైన ఈ సందర్భంగా రూపొందించిన అకాడమిక్ డైరెక్టర్ ఎంఏ రహీం సోహైల్, ఉపాధ్యాయులు మహమ్మద్ పాతి మున్నీసా, సయ్యద్ రిజ్వానాలను అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుదాం

త్రిపురారం. ప్రభాతవార్త:
కాలుష్యం, అనారోగ్య సమస్యలకు హేతు వు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుదామని ప్రముఖ సామాజికవేత్త, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అల్వాలపాడు, రాజేంద్రనగర్ గ్రామాలకు చెందిన వరి నాట్లు వేసే మహిళా కూలీలకు కాటన్ లంచ్ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సాగర్ ని మెరుగైన సాగర్ గా రూపుదిద్దెం దుకు చేస్తున్న కృషిలో భాగంగా తాను ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవే లక్ష్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా 12 రకాల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అందులో భాగంగానే వర్షాకాలంలో వరి నాటు విషయం మహిళా రైతు కూలీలు ప్లాస్టిక్ కవర్లు తమ లంచ్ బాక్సు పెట్టుకొని పోవడం చూసి ఆ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు వారికి తెలియజేసి వాటిని నిర్మూలించి వాటి స్థానంలో కాటన్ లంచ్ బ్యాగులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్, అనుముల మండలాల మాజీ వైస్ ఎంపీపీ లు ఎడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, బుర్రి రామిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కలగాని శ్రవణ్, వెంకన్న యాదవ్, సైదులు యాదవ్, నాగార్జున రెడ్డి, లింగస్వామి, శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, అబ్దుల్ కరీం, నితిన్ తదితరులున్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

మాడుగులపల్లి, ఆగస్టు 01(ప్రభాతవార్త



ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని, నేటి బాలలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత కేవలం ఒక్క ఉపాధ్యాయులకే సాధ్యమని, ఎందరో విద్యార్థులను, విద్యా బుద్ధులు నేర్పి, వారిని గొప్ప, ఉన్నత స్థాయికి ఎదిగేందుకు మార్గ నిర్దేశనం చేయగల సామర్థం కేవలం ఒక్క ఉపాధ్యాయునికే ఉందని, అందుకే ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఉన్నతమైనదని, కన్నెకల్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ నన్నూరు నాగిరెడ్డి పదవి విరమణ కార్యక్రమం లో, జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ యొక్క పదవి విరమణ కార్యక్రమం లో మండల విద్యాధికారి సి ఎచ్ వెంకటమ్మ, పిఆర్టీయూ మండల బాధ్యులు నిరంజన్ రెడ్డి, కార్లోస్, మాడుగులపల్లి మండల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## పిల్లర్స్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మిర్యాలగూడ. ఆగస్టు 1 ప్రభాతవార్త
ప్రతిభావంతులైన నాయీ బ్రాహ్మణ విద్యార్థులను ఉన్నత విద్య కై ప్రోత్సహించాలి అనే ఉద్దేశంతో నాయీ పిల్లర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాయీ ప్రతిభా పురస్కారాలు నిర్వహిస్తున్నాం అని నాయీ పిల్లర్స్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగవెల్లి ఉపేందర్ తెలిపారు. శుక్రవారం నాయీ ప్రతిభా పురస్కార గ్రహీతల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏటా పదో తరగతి, ఎఫ్ సెట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన నాయీ బ్రాహ్మణ విద్యార్థి భవాని కి రూ. 5 వేల నగదు అందించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన నేరేడు కొమ్ము మీనా, చిత్తలూరు స్వేత లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలగడప గిరిధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి



సత్యనారాయణ, మాజీ జిల్లా అధ్యక్షులు ఎలుగుబెల్లి కృష్ణమూర్తి, నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాయంచు నర్సింహ, ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సైదులు, కేతేపల్లి యాదగిరి, గోలి యాదగిరి, నాగవెల్లి యాదగిరి. హనుమంతు, కద్దాల వెంకట్, రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు...

## ఐక్యంగా ఉద్యమిద్దాం

త్రిపురారం. ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కొరకు ఐక్యంగా ఉద్యమిద్దామని బారాస మండల అడ హక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి అన్నారు. సాగర్ మాజీ శాసనసభ్యులు, బారాస నియోజకవర్గ ఇన్చార్జి నోముల భగత్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు అండగా మేమున్నామంటూ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన కార్యక్రమాలు భాగంగా శుక్రవారం మండలంలోని బాబాసాయిపేట గ్రామంలో పార్టీ ప్రతినిధి బృంద సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు అసంబద్ధమైన హామీలతో, అమలుకు సాధ్యం కానీ ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించి సంక్షేమ పథకాల అమలులు అధికార పార్టీ వారికి అందిస్తూ అర్హులైన పేదలపై వివక్ష చూపుతుందన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా ప్రజా భాగస్వామ్యంతో ప్రజలను సమీకరించి క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని, అందుకు పార్టీ క్యాడర్ సమన్వయంతో పనిచేసి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, అక్కడేవులపల్లి పాక్స్ వైస్ చైర్మన్ గుండెబో యిన వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, భైరం కృష్ణ, పార్టీగ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు సాయిలు, ఎల్లయ్య, వీరయ్య, వెంకటయ్య, సత్యనారాయణ తదితరులున్నారు.

## అంజయ్యఆశయాలను సాధించాలి

మిర్యాలగూడ. ఆగస్టు 1 ప్రభాతవార్త



కామ్రేడ్ నకిరేకంటి అంజయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సీఐటీయూ నాయకులు నకిరేకంటి అంజయ్య వర్ధంతి సభ నిర్వహించారు. అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజయ్య నిరంతరం కార్మికుల కోసం పోరాటాలు చేశారని, వారి హక్కులు, సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. హమాలీ కార్మికుడిగా ఎఫ్ సి ఐ లో హమాలీల ఐక్యతకు కృషి చేశారని చెప్పారు. కార్మికులను సంఘటితం చేసి సంఘాల నిర్మాణం కోసం ఆయన ఎంతో కృషి చేశారని చెప్పారు. అదేవిధంగా సిపిఎం పార్టీ బలోపేతంకు కృషి చేశారన్నారు. కార్యకర్తలకు, కార్మికులకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం చేయటంలో తమ వంతు పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదె పద్మ ,పట్టణ కమిటీ వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, బొచ్చు కోటిరెడ్డి, దేశిరాం నాయక్, కోడిరెక్క మల్లయ్య, గోవర్ధన, అరుణ, ఊర్మిళ, పులమ్మ, రమేష్, బి ఎం నాయుడు, ఏసు, వజీర్, వెంకటయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎం చంద్రశేఖర్ కు ఆత్మీయ వీడ్కోలు

మాడుగులపల్లి, ఆగస్టు 01ప్రభాత వార్త



మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతనికి, పేద మహిళల ఆర్థిక అభివృద్ధిలో వారికి, బ్యాంక్ ల ద్వారా రుణాలను ఇప్పించి, తిరిగి సక్రమంగా చెల్లించేందుకు కృషి చేస్తున్న మండల అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ ఏపీఎం భాష పాక చంద్ర శేఖర్ డిఆర్డిఏ సెర్ప్ నల్లగొండ కు బదిలీకాగా ఆయనను ఆత్మీయంగా సన్మానించి వీడ్కోలు పలికిన, సీసీలు నాగయ్య, స్వాగత్ రావ్ తదితరులున్నారు. కాగా శుక్రవారం మాడుగులపల్లి నూతన ఏపీఎం గా సూర్యాపేట కు చెందిన మధుసూదన్ బాధ్యతలు స్వీకరించారు.

## వృక్షశాస్త్రం బోధించుటకు దరఖాస్తుల ఆహ్వానం

మాడుగులపల్లి, ఆగస్టు 01ప్రభాతవార్త



కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాల లో, ఇంటర్ బోటనీ (01 ) సబ్జెక్ట్ ను బోధించుటకు ఎంఎస్సి బోటనీ, బిఈడి అర్హత కలిగి గెస్ట్ ఉపాధ్యాయులుగా బోధించుటకు మహిళా అభ్యర్థులు నేరుగా దరఖాస్తుచేసుకొని ఆగస్టు 2,3 తారీకుల లోపు శ్రీనివాస్ నగర్ మిర్యాలగూడ కళాశాల సంప్రదించాలని పాఠశాల, కళాశాల ఎస్ ఓ సునీత తెలిపారు.

# శ్రీవిజయ దుర్గ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**పుష్పాలంకరణలో ఆకట్టుకున్న విజయదుర్గ**

**నేరేడుచర్ల,ఆగస్టు1,ప్రభాతవార్త:**

నేరేడుచర్లలో ని శ్రీ విజయదుర్గ ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయ సిద్ధంగా వైభవంగా సామూహిక వరలక్ష్మివ్రతాలు నిర్వహించారు. ఆలయ పూజారి మొలుగు శ్రీనివాస చార్యులు ఆధ్వర్యంలో ఆలయంలోని అమ్మవారిని ప్రత్యేకంగా పూలమాలలతో పుష్పాలంకరణ చేయగా భక్తులను ఆకట్టుకుంది. మహిళలు శ్రీ విజయ దుర్గని దర్శించుకుని అనంతరం ఆలయమండపంలో ఏర్పాటు చేసిన సామూహిక వరలక్ష్మి వ్రతాలు వేదమంత్రాలతో సంప్రదాయ



సిద్ధంగా జరుపుకున్నారు. శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక



అలంకరణలో దర్శనం చేసుకుని అనంతరం వరలక్ష్మి వ్రతాలలో పట్టణం నుండి కాక పరిసర ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి పాల్గొన్నారు. ఆలయ కమిటీ భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## వైభవంగా శ్రావణ శుక్రవారం అభిషేకాలు

**మేళ్లచెరువు,ఆగస్టు 1, ప్రభాతవార్త:**





మండల కేంద్రమైన మేళ్ల చెరువులోని శ్రీ దుర్గాలయం, శ్రీ ఇష్టకామేశ్వరి సమేత ఆలయం, శ్రీ స్వయంభు శంబులింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీనగర్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి, ప్రియ నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ కృష్ణ స్వామి, శ్రీ కోదండరామ స్వామి దేవాలయాలలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం అభిషేకాలు, సహస్రనామాలు, పుష్పార్చనలు, గోమాతకు ప్రత్యేక శ్రావణ పూజలు,మంగళహారతులు తదితర పూజాకార్యక్రమాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమాలలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాదెళ్ల శంబిరెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణువర్ధనశర్మ,శివధనంజయ శర్మ,భాను కిరణ్ శర్మ, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, వెంకటప్రసాదాచార్యులు,వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యజ వెంకటాచార్యులు, వాసుదేవా చార్యులు, పవన కుమారాచార్యులు లతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల ధర్నా విజయవంతం చేయాలి

**ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు**

**నేరేడుచర్ల,ఆగస్టు1,ప్రభాతవార్త:**



ఉపాధ్యాయల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5న సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం నేరేడుచర్ల,పెంచికల్‌దిన్న,పాలకీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ పదేళ్ల గత ప్రభుత్వ పాలనలో విద్యారంగం నిర్వీర్యమైపోయిందని,కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సమస్యలన్నీ తాము అధికారంలోకి రాగానే వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిందని అన్నారు. నేటికీ 19 నెలలు పూర్తయిన డిఏలు లేవని పిఆర్సి లేదని పెండింగ్ బకాయిలు పూర్తిగా చెల్లించడం లేదని హెల్త్ కార్డులు ఇవ్వడం లేదని సిపిఎస్ రద్దు చేయలేదని గురుకుల పాఠశాలలలో సమయాలు మారనే లేదని, 29 రోజుల సమ్మె వేతనం ఇవ్వలేదన్నారు. మోడల్ స్కూళ్లలో ప్రమోషన్ల లాంటి31 డిమాండ్లతో ప్రభుత్వం దృష్టికి అనేకమార్లు తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీదశల వారి పోరాటాన్ని చేపట్టిందని దీనిలో భాగంగానే రెండవ దశలో ఆగస్టు 5 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నానిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సంఘాలకతీతంగా ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకలు నెమ్మది వెంకటేశ్వర్లు ,నాగండ్లనర్సింహారావు, రషీద్ ఖాన్, పూనాటివెంకటేశ్వర్లు, మాతంగిశ్రీనివాస్, రాఘవరెడ్డి జానయ్య వెంకటేశ్వర్లు,ఎల్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ కు ప్రధాన పార్టీలు సమన్వయంతో సహకరించుకోవాలి

**బీసీ జేఏసీ సమావేశంలో నేతల ఉద్ఘాటన**

**నేరేడుచర్ల ,ఆగస్టు 1, ప్రభాతవార్త :**



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు చట్టసభల్లో 50 సాధించేంతవరకు ప్రధానరాజకీయ పార్టీలు సమన్వయంతో సహకరించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు కోరారు. శుక్రవారం లోని విశ్వబ్రాహ్మణ సత్రంలో జరిగిన బీసీ జేఏసీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పట్ల రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణలోని అన్ని రాజకీయ పక్షాలు జేఏసీగా ఏర్పాటు చేసుకొని సకల జనుల సమ్మె ద్వారా ప్రపంచానికి ఉద్యమ ధాటిని చవిచూపించి, తెలంగాణ సాధించుకున్నామని ఆ సందర్భంలో కాంగ్రెస్,బిజెపి సమన్వయంతోపని చేయడం ద్వారానే తెలంగాణ సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా అస్తిత్వ ఉద్యమాలకు ఊపిరిలూదడమే మనం చేయాల్సిన పని అని, బీసీ రాజ్యాధికారం కోసం ఎస్ సీలు బీసీలు మైనారిటీలు ఎస్ టి సిద్ధంగా ఉన్నారని నాయకులే తమలో తాము కలహించుకొని, ఉద్యమాన్నినీరు గారు వస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బొడ్డుపల్లి సుందరయ్య, సరికొప్పుల నాగేశ్వరరావు, గుర్రం మార్కండేయ, కీత భద్రయ్య, సులువ యాదగిరి ,ఆకారపు వెంకటేశ్వర్లు ,బాల వెంకటేశ్వర్లు ,అంబటి నాగేశ్వరరావు, చిలకరాజు శ్రీను ,కొమ్రరాజు వెంకట్, ముత్యాల భాస్కర్ ,పర్వత నాగేశ్వరరావు, తమ్మిశెట్టి రాజేశ్,గోపిశెట్టి సతీష్,బుడిగే చంద్రయ్య, కొప్పు సోమేశ్వర్, సురోజు వెంకటేశ్వర్లు, లంకలపల్లి శంకరాచారి, ఆవుల కోటి, కొప్పు రామకృష్ణ, కాలం సైదులు, గంగాపురం తులసి ,బోనగిరి నాగమ్మ, చిలకరాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## తడిచెత్త పొడి చెత్త పై అవగాహన

**నేరేడుచర్ల,ఆగస్టు1,ప్రభాతవార్త:**



నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 61వ రోజు శుక్రవారం స్థానిక 11వ వార్డులో తడి చెత్త పొడి చెత్త పై ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు. డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. 11వ వార్డులో రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారుల సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పిలు సర్వే నిర్వహించారు. 11వ వార్డులో నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను , ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత దరఖాస్తు చేయించుటకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు . ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు,ప్రజా ప్రతినిధులు, సమభావన సంఘాలు సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## నిబద్ధతతో లక్ష్యసాధన సాధ్యం

**వీరవెల్లి శ్రీలత**

**గరిడేపల్లి, ఆగస్ట్ 1, ప్రభాతవార్త :**




ఆధునిక సమాజంలో నేటి యువతకు నిబద్ధతతోనే లక్ష్యసాధన సాధ్యమవుతుందన్న విషయాన్ని గుర్తించాలని మోటివేషనల్ స్పీకర్, ఇన్ఫాక్ట్ నారీ సెల్ రీజనల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత పేర్కొన్నారు. మండల పరిధిలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయిన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత తమ లక్ష్యాలను సాధించాలంటే ఒక నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకొని దానిని క్రమశిక్షణతో అనుసరిస్తూ కష్టపడి చదవాలని సూచించారు. తాము ఎంచుకున్న ఉన్నతమైన మార్గంలో మంచి ఫలితాలను పొందాలంటే విద్యార్థి దశ నుంచి ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదవాలని తద్వారా లక్ష్యాలను సాధించుకునే అవకాశం ఉంటుందన్నారు. యువత విద్యలో నైపుణ్యత తో పాటు సామాజిక అంశాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని సన్మార్గంలో నడిచి గొప్ప లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలని ఆమె కోరారు. క్రమశిక్షణ, పట్టుదల, శ్రమ, సాధన అంశాలను అనుసరిస్తే యువత సమాజానికి మార్గదర్శకులు గా నిలుస్తారని ఆమె తెలిపారు. క్లబ్ అధ్యక్షులు లైన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, ఉపాధ్యాయ బృందం, లైన్స్ క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, రామయ్య, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల తనిఖీలు

**మేళ్లచెరువు,ఆగస్టు 1, ప్రభాతవార్త :**



మేళ్లచెరువు మండలంలోని మంగలికుంట తండా తో పాటు పలు గ్రామాలలో శుక్రవారం సోషల్ ఆడిట్ సామాజిక బృందం 2024-2025 సంవత్సరంలో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో ఎస్ఆర్ పి అలుగుబెల్లి సందీప్ రెడ్డి, బండి రామకృష్ణ, రాంబాబు, కృష్ణవేణి, అశ్విని, టిఆర్‌పి లు, కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్,అర్చకులు పద్మనాభచార్యులు,రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రినారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లో గిరిప్రదక్షిణ



*యాదగిరిగుట్ట,అగస్ట్ 1 ప్రభాతవార్త*

తెలంగాణ పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్షీ  ్మ నరసింహ స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. శ్రావణ శుక్రవారం స్వామి వారి జన్మ నక్షత్రము స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని భక్తులు స్వామివారి ఆలయానికి వేలాదిగా తరలివచ్చారు. ఉదయ0 నాలుగు గంటల నుండి స్వామివారిని ప్రసన్నం చేసుకునేందుకు గిరిప్రదక్షిణ చేపట్టారు. అనంతరం స్వామి వారి ప్రధాన ఆలయంలో స్వాతి నక్షత్రమును పురస్కరించుకుని స్వామివారికి అమ్మవారికి శతఘటాభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి ఆలయములో 108 కలశాలను ఉంచి పూజలుచేసి ప్రత్యేక జలాలు, ఫల రసాలు ,పాలు ,పెరుగు, పంచామృతాలతో స్వామి వారికి అభిషేకం చేశారు.. శ్రీ స్వామివారి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా ఆలయాన్ని పచ్చని తోరణాలు పూలమాలలతో ముస్తాబు చేశారు. ఆలయ ఈవో కమిషనర్ వెంకటరావు ఆధ్వర్యంలో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు. భర్త జనులందరికీ ఉచిత పులిహోర ప్రసాద వితరణ జరిగింది.

## ఫర్నిచర్ షాపులోకి దూసుకెళ్లిన ఇసుక ట్రాక్టర్..

*.ఆలేరు ఆగష్టు 1 ప్రభాతవార్త*





శ్రీ లక్ష్మీనరసింహ ఉడెన్ ఫర్నిచర్ వర్క్ షాప్ లోకి మహిళా ను డి కొడుతూ షాపులోకి దూసుకెళ్లిన సంఘటన శుక్రవారం ఆలేరు పట్టణం లో చోటుచేసుకుంది, పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన వల్లపు రాజమణి పని నిమిత్తం మీసేవ కేంద్రానికి పని ముగించుకొని రోడ్డుపై వెళ్తున్న క్రమంలో ఇసుక టాక్టర్ కేఆర్ టాకీస్ పోయే కాలనీ వద్ద మలిపే క్రమంలో అదుపుతప్పి మహిళను ఢీ కొట్టి షాపులోకి దూసుకెళ్లింది, షాపులో పనిచేస్తున్న వర్కర్లు ఒక్కసారి భయాందోళనలకు గురై బయటికి పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో బాలమణి అనే మహిళా కు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించి మైనర్లు లతో ట్రాక్టర్ నడుపుతున్నారని పట్టణ ప్రజలు బలంగా ఆరోపిస్తున్నారు.

## మృతుని కుటుంబానికి యువసేన సాయం

*రాజపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త*

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు దేవి నర్సింలు ఇటీవల మరణించగా శుక్రవారం కుటుంబాన్ని పరామర్శించిన జెల్ల పరమేష్ యువసేన 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి మానసిక ధైర్యాన్ని జెల్ల పరమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కల్లూరి

*రాజపేట ఆగస్టు 1 ప్రభాతవార్త*

రాజపేట పట్టణ కేంద్రంలోని సాక్షి   పాత్ర మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు గందేటి పాల్ రెడ్డి లూథియా దంపతుల చిన్న కుమారుడు గందేటి జీవన్ కుమార్ రెడ్డి దీపిక రెడ్డిల వివాహం ఇటీవల జరగగా శుక్రవారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పాముకుంటలో డ్రైనేజీ అస్తవ్యస్త పరిస్థితిని సరి చేయాలంటూ వినతి

*రాజపేట ఆగస్టు 1 ప్రభాతవార్త*




రాజాపేట మండలంపాముకుంట గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ గత నాలుగు నెలలుగా సరిగా లేక, వీధిలైట్లు గత కొన్ని రోజులుగా రాకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని చర్యలు తీసుకోవాలంటే శుక్రవారం కార్యదర్శి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. రెండు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాముకుంట గ్రామ పంచాయితీ కార్యదర్శికి బిజెపి రాజపేట మండల బీసీ మోర్చా అధ్యక్షులు కాకల్ల నవీన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన సీఐ

*. .ఆలేరు ఆగస్టు 1 ప్రభాతవా ర్త*




ఆలేరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓ సీఐ గా డి. యాలాద్రి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ హెచ్ ఓ విధులు నిర్వహించిన కొండలరావు స్పెషల్ బ్రాంచ్ టు బదిలీ కావడంతో ఆయన స్థానంలో సూర్యాపేట స్పెషల్ బ్రాంచ్ గా విధులు నిర్వహించారు. ఆలేరుకు ఎస్ హెచ్ ఓ గా బదిలీ చేస్తూ రాచకొండ సి పి సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ మాట్లాడుతూ. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు




## లోటస్ టెంపుల్ లో సామూహిక కుంకుమార్చన.



*యాదగిరిగుట్ట, ఆగస్టు 1 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ లక్షీ  ్మ నరసింహ స్వామి వారి ఆలయ చెంతన ఉన్న లోటస్ టెంపుల్ లో శుక్రవారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శంకర శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ నిర్వహకులు ఉచితంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళలు 50 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ సామూహిక అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. శ్రావణమాసంలో ప్రతి శుక్రవారం ఉచిత సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, నాలుగవ శుక్రవారం సామూ హిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగానే భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లోటస్ టెంపుల్ శాశ్వత గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి బెజగం వెంకట నరసయ్య,కోశాధికారి బచ్చు చండేశ్వర్, సహాయ కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు బెజగం శివకుమార్, కార్యదర్శి ఉప్పల రమేష్, పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈనెల 22వ తేదీన శుక్రవారం నిర్వహించే సామూహిక వరలక్ష్మి వ్రత పూజల్లో మహిళలుపాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

## యాదగిరిగుట్ట సత్రం ఉపాధ్యక్షులు సుదర్శనం మృతి

*యాదగిరిగుట్ట, ఆగస్టు 1 ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం సంఘం, లోటస్ టెంపుల్ ఉపాధ్యక్షులు నాగబండి సుదర్శనం అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. జనగామలోని ఆయన స్వగృహంలో మృతిచెందగా బంధువులు కుటుంబ సభ్యులు ఆర్యవైశ్య సంఘ నాయకులు సత్రం నిర్వాహకులు అభిమానుల మధ్య అంత్యక్రియలు జరిగాయి. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి యాదగిరిగుట్టలోని సత్రం లోటస్ టెంపుల్ అభివృద్ధికి నాగ బండి సుదర్శనం ఎనలేని సేవలు అందించారని యాదగిరిగుట్ట సత్రం శాశ్వత గౌరవ అధ్యక్షులు పొద్దుటూరి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి బెజగం వెంకట నరసయ్య, కోశాధికారి బచ్చు చండేశ్వర్, సహాయ కార్యదర్శి, ఇమ్మడి శ్రీనివాసులు అన్నారు. మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు.

## నీలి నాలుక టీకాల నివారణ టీకాలు

*యాదగిరిగుట్ట ఆగస్టు 1 ప్రభాతవా ర్త*



యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో బ్లూటంగ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ ని శుక్రవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత వాపు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా చొల్లేరు గ్రామంలో గొర్రెల కాపరి లక్ష్మయ్య గొర్రెలకు టీకా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎన్ని గొర్రెలు ఉన్నాయి, ఇప్పటి వరకు గొర్రెలకు ఏమైనా రోగాలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు.అన్ని గొర్రెలకు ఉచితంగా ప్రభుత్వం వ్యాక్సిన్ అందిస్తుంది అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీవాలను కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

# పౌతి చేయకుండా తిప్పుతున్న అధికారులు

## జిల్లా కలెక్టర్ ను వేడుకున్న మహిళ

*రాజాపేట ఆగస్టు 1 ప్రభాతవార్త*

రాజాపేట మండలంలోని సోమారం గ్రామానికి చెందిన. కొండూరు రమేష్ గత ఏడాది మరణించగా అతని పేరు పైన ఉన్నటువంటి.గ్రామ పరిధిలోని వ్యవసాయ భూమి, కొత్త పాస్ బుక్ కలదు.తన భార్య అయినటువంటి. మంజుల ఫౌతి చేసుకొనుటకు జూన్ 26న భూ భారతి ఆన్లైన్లో డబ్బులు చెల్లించి, స్లాట్ బుక్ చేసుకున్నారు. జూన్ 28న తమ ముగ్గురు కుమార్తెలను తో కలిపి, రెవిన్యూ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ నరసింహులు కు దరఖాస్తు అందజేయగా వారు పంచనామ నిర్వహించారు.అట్టి స్లాట్ బుకింగ్ నంబర్ 2500303170 లో సర్వే నెంబర్లు 58 అ/1లో 37 గుంటల, 67 ఇ,లో 02 గుంటల ముప్పావు,భూమి కలదు. ఏ ఆర్ ఐ నరసింహులు సుమారు 20 రోజుల సమయం సమయం పడుతుంది మీరు వెళ్లిపోండి అని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి రెవెన్యూ సదస్సులలో సోమారం గ్రామంలో నాలుగో తారీఖున 57 సర్వేనెంబర్ లో 15 గుంటల భూమి రావాలని దరఖాస్తు చేసాము దానికి సంబంధించిన పాస్ బుక్ ఇతర ఆధారాలను సదస్సులో దరఖాస్తుతో సమర్పించాము. కొద్దిరోజుల సమయానికి భూమి ఎంక్వయిరీ కి వచ్చి ఈ 15 గుంటలకి సంబంధించిన దరఖాస్తులు కలెక్టర్ కి పంపబడుతుందని తెలిపారు. అలా రోజులు గడిచిన తర్వాత జూన్ 26 ఉదయం సమయంలో ఇంటికి వచ్చి నేను ఫౌతి దరఖాస్తు పెట్టుకున్నటువంటి స్లాట్ బుకింగ్ కాగితాలతో పాటు తాను పంచనామ నిర్వహించినటువంటి కాగితాలను తిరిగి మా ఇంటి వద్ద ఇచ్చి వెళ్లారు.ఇట్టి విషయమై గ్రామస్తుని సలహా కొరకు సంప్రదించగా ఈ ఫైలు పూర్తికాలేదు అని వారు తెలిపారు.నేను అనగా మంజుల విషయమై ఏఆర్ఐ నరసింహులుకి ఫోన్ చేసి విషయం తెలుసుకుందామని అడగగా వారు మీ సేవ సెంటర్ కు వెళ్లి చలానా కట్టాలి వేలిముద్ర వెయ్యాలి కానీ ఫైలు ఆన్లైన్ చేసి ఓటీపీ ద్వారా పూర్తయిందని మేము తెలిపాము. అయితే వెంటనే మీరు తహసిల్దార్ కార్యాలయంలోని సబ్ రిజిస్టర్ లో ఫొటోస్ దిగి ఆన్లైన్ చేసుకొని పేపర్ తీసుకోవాలని మీరు వెంటనే వెళ్లాలని చెప్పారు.ఏ ఆర్ ఐ చెప్పిన సమయానికి వెళ్లగా అక్కడ ఉన్న భూ భారతి ఆపరేటర్ ఇది ఫైల్ ఇంకా పూర్తి కాలేదు దీనికి సంబంధించిన చెక్ లిస్ట్ ఏ ఆర్ ఐ తాసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయంకు పంపలేదని తెలుపగా..నేను చాలా మనోవేదనకు గురయ్యాను. నన్ను ఇలా ఆఫీస్ లో చుట్టు ఎందుకిలా తిప్పుతున్నారని. ఏమీ తెలియని వాళ్ళని ఇలా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఆఫీస్ లో కంప్లీట్ అయింది అన్నారు. ఆఫీస్ కి వెళ్లి కంప్యూటర్లో తెలుసుకోగా ఇంకా పెండింగ్లోనే ఉందని అక్కడ ఉన్నటువంటి ఆపరేటర్ తెలిపారు. ఇలా ఏమి తెలియని వాళ్ళని తిప్పడం మంచిది కాదు సార్ అని నా భర్త చనిపోయి నా బాధలో నేను ఉంటే ఇలా ఆఫీసు చుట్టూ రెండు నెలలుగా తిప్పడం సరి కాదన్నారు..జిల్లా కలెక్టర్ ఇతనిపై తక్షణమే కఠినంగా చర్యలు తీసుకొనిన్నాకు న్యాయం చేయాలని మంజుల కోరారు.

## మోరీలు వేసి రోడ్డు మర్చిన కాంట్రాక్టర్ రోడ్డు పూర్తి చేయాలని రైతుల నిరసన

*నాగారం ఆగస్టు 01 ప్రభాత వార్త*

నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామం నుంచి నర్సింహులగూడెం మీదుగా తుంగగూడెం వరకు మంజూరైన బీటీ రోడ్డు పనులలో కాంట్రాక్టర్ మోరీలు వేసి రోడ్డు ను వేయడం మరిచారని వర్ధమానుకోట కు చెందిన రైతులు శుక్రవారం బాటలో నిలిచి బురద లోకి దిగి నిరసన తెలిపారు.పనులు వెంటనే ప్రారంభించేలా జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్, అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో రోడ్డు నిర్మాణానికి ప్రధానమంత్రి సడక్ యోజన కింద రూపాయలు 2.27 కోట్లు మంజూరైనా కాంట్రాక్టర్ పనులను చేపట్టడం లేదనీ రైతులు ఆరోపించారు. నామమాత్రంగా కాంట్రాక్టర్ మోరీలు వేసి రోడ్డు ను గుంతలు గా తవ్వి పనులు పూర్తి చేయకుండా వదిలేశారు అని ఆందోళన వ్యక్తం చేశారు.వర్షాకాలంలో రైతులు వ్యవసాయ పంట పోలలకు వెళ్లాలంటే



ప్రతినిత్యం నరకయాతన అనుభవిస్తున్నాము అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు నిర్మాణం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణం చేయనిపక్షంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కమ్మల మల్లేష్, బండగొర్ల ఎల్లయ్య పంది సోమ నరసయ్య గుండ గాని కొమురయ్య బట్టు సోమేశ్ మహేష్ మెరుగు సోమేశ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు అధిక రోగ నిరోధకశక్తి అందించాలి

*సూర్యాపేట ఆగస్టు 01 ప్రభాతవార్త:*

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,ఆరోగ్య శాఖ సంయుక్తంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూర్యాపేట ప్రసూతి విభాగం లో శుక్రవారం తల్లిపాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా సంక్షేమ అధికారిని దయానందరాణి మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ బిడ్డ పుట్టిన గంటలో ఇచ్చే పాలను ముర్రుపాలని, ఈ పాలను బిడ్డకు మొదటి టీకా గా అభివర్ణిస్తారని, వీటి ద్వారా బిడ్డకు అధిక రోగ నిరోధకశక్తి,అందజేయబడుతుందని తెలియజేశారు.గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రవణ్ మాట్లాడుతూ ఒక తల్లికి మాతృత్వం అనేది బిడ్డకు పాలు ఇవ్వడంలోనేఉన్నదని,ఇటువంటి తల్లిపాలను ఎటువంటి అపోహలకు తావు లేకుండా బిడ్డలకు తప్పకుండా అందించాలని అవి బిడ్డ ముందు భవిష్యత్తుకు ఎంతో ఆవశ్యకమని తెలియజేశారు.సీనియర్ పెడియాట్రిషియన్ శ్రీకాంత్ మాట్లాడుతూ మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు మాత్రమే అందించాలని వాటిలో బిడ్డకు కావాల్సిన పోషక



పదార్థాలు సమపాలనలో అందించబడుతాయని, డబ్బాపాలను వినియోగించడం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్లు, హాస్పిటల్స్ స్టాఫ్ నర్స్ లు ,అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించాలి

*సూర్యాపేట ఆగస్టు 01 ప్రభాతవార్త*

: పని ప్రదేశంలో, ఉద్యోగం చేసే చోట మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు హెచ్చరించారు, పని చేసే చోట మహిళలకు భద్రత, భరోసా కల్పించడం అందరి బాధ్యత, మహిళలను గౌరవించడం మన సంప్రదాయం, వారి ఎదుగుదలగు తోడ్పాటు ఇవ్వాలి, మహిళా సాధికారిత సమాజానికి మంచిది అని ఎస్పీ గారు ఒక ప్రకటనలో తెలిపినారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారు, కాలం, సమయం లెక్కచేయక పని చేస్తున్నారు అన్నారు. కుటుంబాన్ని పిల్లలను సరిదిద్దవంలో తల్లిగా మహిళా తన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తున్నది, అలాంటి మహిళా సమాజంలో ఏదోరకంగా వేధింపులకు గురవుతూనే ఉన్నది అన్నారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నది అన్నారు. ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంక్ లు, మార్కెట్ లు, ప్రభుత్వ ప్రవేటు సంస్థలు, ఫ్యాక్టరీలు, కూలీ ప్రదేశాలు ఇలా ఎక్కడైనా మహిళా పని చేసేచోట మహిళలను వేధించిన, ఇబ్బంది ులకు గురి చేసిన, అపహాస్యం చేసినా,



కించపరిచినా చట్టపరంగా చర్యలు ఉంటాయి అన్నారు. వేధింపులకు సంభందించి డయల్ 100 కు, జిల్లా షిటీమ్ పోలీస్ 8712686056 నంబర్ కు ఫిర్యాదు చేయాలి అన్నారు.

## తల్లి పాల ద్వారా శిశువులకి పోషకాలు

### సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*మోతె.. ఆగస్టు 1ప్రభాత వార్త.*

.తల్లి పాల ద్వారా శిశువులకి పోషకాలు అందుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఎ ఎన్ సి రిజిస్టర్, ఓ పి రిజిస్టర్ పరిశీలించారు. బ్లడ్ టెస్ట్ వివరాలు, మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఎ ఎన్ సి చెకప్ కి వచ్చిన వారితో కలెక్టర్ మాట్లాడి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం తీసుకుంటే శిశువు ఎదుగుదల ఉంటుందని,ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రసవాలు పెంచేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని తెలిపారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడైనా డెంగ్యూ కేసులు గుర్తిస్తే వారి ఇంటి పరిసర ప్రాంతాలలో శానిటేషన్ చేయాలని ఎంపిడిఓ కి సూచించారు.మోతె మండల కేంద్రానికి చెందిబరువు తక్కువ ఉన్న నిషాంత్ బరువు, ఎత్తు పరిశీలించి ప్రతి రోజు అంగన్వాడీ లలో గ్రుడ్డు, భోజనం, స్నాక్స్ తీసుకోవాలని ఇంటి వద్ద కుడా తల్లితండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.భూ భారతి అర్జీలకి అధిక ప్రాధాన్యతనిస్తూ గ్రామాల వారీగా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి భూ సమస్య లను పరిష్కరించాలని తెలిపారు.ఎస్ ఆర్ ఎస్ పి 22 ఎల్ కాల్వ రాంపురం తండా వద్ద కాల్వను పరిశీలించి నీరు సరఫరాకి సిద్ధం అయ్యేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకి ఆదేశించారు.జిల్లాలో కావాల్సినంత యూరియా నిల్వలు ఉన్నాయని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి వెంటనే సరఫరా చేస్తున్నామని రైతులు ఎంత అవసరం ఉంటే అంతే తీసుకోవాలని ముందుగానే తీసుకొని నిల్వ చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, మెడికల్ అధికారి యస్వంత్, ఆయుష్ డాక్టర్ వాణి, స్టాఫ్ నర్సులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

## మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

*తుంగతుర్తి. ఆగస్టు1. ప్రభాత వార్త*



స్వచ్ఛందంగా మొక్కలు నాటి సంరక్షి ంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తుంగతుర్తి లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రామాలయంలో లైన్స్ క్లబ్ సభ్యులతో కలిసి మొక్కలు నాటి మాట్లాడుతూ సమాజంలో పేదలకు సేవ చేయాలనే లక్ష ్యమే లైన్స్ క్లబ్ ఉద్దేశమన్నారు. ప్రతి ఒక్కరు పేదలకు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం రామాలయ పూజారి కాటూరి రామాచార్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కోశాధికారి గుండగాని రాము, లైన్స్ క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఒరుగంటి శ్రీనివాస్, ఒరుగంటి సుభాష్, ఎనగందుల గిరి, రామాలయ చైర్మన్ ఎనగందుల సంజీవ, గుడిపూడి లక్ష్మణరావు, పులుసు వెంకటనారాయణ గౌడ్, తల్లాడ పద్మ, సూర్యకళ, రాణి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం పేద ప్రజలకు కొండంత అండ

*తుంగతుర్తి. ఆగస్టు 1. ప్రభాత వార్త*



పేద ప్రజలకు కొండంత అండ అని ఎమ్మెల్యే సామేలు అన్నారు. శుక్రవారం తుంగతుర్తిలో నిరుపేద మహిళలు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వివిధ పత్రిక ల ద్వారా విజ్ఞప్తి చేయడంతో వారి ఇంటికి స్వయంగా వెళ్లి కుటుంబ పరిస్థితి తెలుసుకొని మాట్లాడారు. నిరుపేద మహిళలైన గాధంగి ఉమా, అనూష, రేణుకలకు తక్షణమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు కుమార్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ,అజయ్, మల్లేష్ దాసరి శ్రీను, కొండ నాగరాజు ,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన సరిపెల్లి అశోక్ కుమార్

*.తుంగతుర్తి . ఆగస్టు 1. ప్రభాతవా*

తుంగతుర్తి మండల సమైక్య ఏపీఎంగా సరిపెల్లి అశోక్ కుమార్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు . ఇక్కడ విధులు నిర్వహి స్తున్న రాంబాబు జాజిరెడ్డిగూడెం మండలానికి బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో ఏపిఎంగా సరిపెల్లి అశోక్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి మండలంలో మహిళా సంఘాల సభ్యులు ఏదైనా సమస్య వస్తే తమ వద్దకు తీసుకురావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సిబ్బంది కూడా విధి నిర్వహణలో సమయపాలన దిశగా ప్రతి ఒక్కరు రావాలని ఆయన సూచించారు.



# ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానాన్ని పున సమీక్షించాలి

*చౌటుప్పల్, ఆగస్టు 1 ప్రభాతవార్త*

ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానాన్ని పున సమీక్షించాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉప వర్గీకరణ చేసుకోవచ్చంటూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన రోజును విద్రోహ దినంగా పాటిస్తూ శుక్రవారం మాల మహానాడు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కమిటీ ఆద్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ జీఓ రాకముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్, ఉద్యోగ నోటిఫికేషన్‌ల్లో వర్గీకరణ అమలు చేయరాదని



డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపధికన ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఎడ్ల లింగస్వామి, సంగం నర్సింహా, జువ్వి రఘుపతి, దొడి యాదగిరి, ఆవుల గణేష్, తగరం వెంకటేశం, యనమాల నాగరాజు, జువ్వి శివ, సాతిరి భానుచందర్, కట్ట శంకర్, మన్నె కుమార్, గోళి స్వామి, మాద రమేష్ తదితరులున్నారు.

# అమరుల ఆశయ సాధన కోసం పాటుపడాలి



*చౌటుప్పల్, ఆగస్టు 1 ప్రభాతవార్త*

అమరుల ఆశయ సాధన కోసం పాటుపడాలని పలువురు సిపిఎం నాయకులు కోరారు. కాచం కృష్ణమూర్తిద 19వ వర్ధంతి వేడుకలను స్థానిక పార్టీ కార్యాలంయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుయు బూర్గు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుయు ఎండి.పాషాలు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఉమ్మడి రాష్ట్రానికి వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షునిగా పనిచేసి ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, బోయ యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, నర్సింహా, అశోక్‌రెడ్డి తదితరులున్నారు.

# ప్రాధమిక ఆరోగ్య ఉప కేంద్రంకు స్థలం కేటాయించాలి

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవనానికి స్థలాన్ని మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు శుక్రవారం తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి విన్నవించారు. ఉప కేంద్ర నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నిధులు మంజూరు చేశారని, గ్రామంలో గ్రామకంఠం భూమిని చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బెల్లంకొండ శంకరయ్య, షేక్ కైసర్, మంచాల ఏసు, నాగులపలిల శ్రావణ్‌కుమార్, బక్కతట్ల వెంకటేష్, తోలుపూరి యాదగిరి, నాతి లక్ష్మణ్‌గౌడ్, శనిగల జంగయ్య, మంచాల దశరథ తదితరులున్నారు.

# విద్యుత్ షాక్ తో గేదె మృతి

భువనగిరి రూరల్ ఆగస్టు 01 ప్రభాతవార్త:



భువనగిరి మండలం ముత్తిరెడ్డి గ్రామానికి చెందిన జక్కుల ఆంజనేయులు వ్యవ సాయ భావి వద్ద మేతవేస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ షాక్ తో గేదె మరణించింది. సుమారు లక్ష 20 వేలు ఉంటుందని రైతు ఆవేద వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు

# వాగుపై వంతెన నిర్మాణం కోసం ఎంపిడిఓకు వినతి

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాల పక్కన ఉన్న వాగుపై బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ శుక్రవారం ఆ గ్రామ నాయకులు ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. జనగాం–నారాయణపురం రోడ్డులో వర్షపు నీరు చేరి పాఠశాలకు విద్యార్థుల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. సానుకూలంగా స్పందించిన ఎంపిడిఓ అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ శంకరయ్య, మంచాల ఏసు, శనిగల జంగయ్య, నాతి లక్ష్మణ్, మంచాల దశరథ, బక్కతట్ల వెంకటేశం, కైసర్, యాదగిరి, శివకుమార్, శ్రావణ్‌కుమార్ తదితరులున్నారు.

# తోటి స్నేహితుని కుటుంబానికి చేయూత



*బొమ్మలరామారం ఆగస్టు 1 ప్రభాతవార్త*

: బొమ్మలరా మారం మండల కేంద్రానికి చెందిన రాంపల్లి భాస్కర్ గౌడ్ 15 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి స్నేహితులు వారి కుటుంబానికి 57 వేల రూపాయల నగదును శుక్రవారం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంపల్లి భాస్కర్ గౌడ్ గ్రామంలో జరిగే ప్రతి పేద కుటుంబానికి శుభకార్యాలకు. చావుకు ఇతర ఫంక్షన్లకు తగినంత సహాయం చేశారని వ్యాపార దృక్పథంతో కాకుండా సహాయం చేయాలని టెంట్లు వేశారని.అట్టి కుటుంబానికి ఎంతో కొంత సహాయం చేయాలని తోటి స్నేహితులం అనుకున్నామని దాంట్లో భాగంగా ఉడుతా సాయంగా కొంత నగదు ఇచ్చామని రానున్న రోజుల్లో వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పోలగొని వెంకటేష్ గౌడ్. వంగ మధుసూదన్ రెడ్డి. దుబ్బాక రామకృష్ణ. హీరేఖర్ గోపీనాథ్. వెంకటేష్ గౌడ్. రామిడి రాంరెడ్డి. కాటేపల్లి శ్యాంసుందర్ రెడ్డి. బండి వెంకటేష్ గౌడ్. దేవేందర్ రెడ్డి. పశువుల వెంకటేష్. మునిగాల శేఖర్ చారి. తదితరులు పాల్గొన్నారు

# ఏ జె ర్ ఆర్థిక సహాయాలు సహాయాలు అందజేత

*వలిగొండ ఆగస్టు 1 ప్రభాతవార్త:*

మండలంలోని వెలువర్తి గ్రామానికి చెందిన ఇంజమూరి అందాలు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందగా ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.




# ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 01 ప్రభాతవార్త*

:భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ జి వరంగల్ వెళుతున్న సందర్భంగా భువనగిరిలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ జి మాట్లాడుతూ జిల్లాలో పార్టీ పనితీరు స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. పార్లమెంట్ లో రాహుల్ గాంధీ దేశ వ్యతిరేకంగా మాట్లాడేది, ఆపరేషన్ సింధూర్ చర్చపై కాంగ్రెస్ పార్టీ సభ్యుల వ్యతిరేకతను,ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్,పట్నం శ్రీనివాస్,జైనపల్లీ శ్యాంసుందర్ రెడ్డి,సూర్వీ శ్రీనివాస్ గౌడ్, ఏలె చంద్రశేఖర్,పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, యాది రెడ్డి, మండల అధ్యక్షులు చీరిక సురేష్ రెడ్డి,రత్నపురం శ్రీశైలం, మహమ్మద్, మేడి కోటేష్, రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, మంగు నరసింహారావు, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, కొల్లోజు సతీష్, కొలిచేలిమ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ రామకృష్ణ దేవాలయంలో సామూహిక కుంకుమార్చన



*చౌటుప్పల్, ఆగస్టు 1 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉమెన్స్ క్లబ్ ఆద్వర్యంలో సామూహిక కుంకుమార్చన కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ఆవరణలో ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్ వేద మంత్రోత్సవాల మధ్య సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో శ్రీ ఉమెన్స్ క్లబ్ ప్రతినిధులు, ఆలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం మండల కన్వీనర్‌గా చిలువేరు శ్రీనివాస్

*చౌటుప్పల్, ఆగస్టు 1 ప్రభాతవార్త*

కుమ్మర్లు రాజకీయంగా మరింత చైతన్యవంతులు కావాలని కుమ్మరి సంఘం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కుమ్మరి సంఘం సమావేశం లక్కారంలోని జయశ్రీ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అడహాక్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా సిలివేరు శ్రీనివాస్, కో–కన్వీనర్‌గా సిలివేరు వెంటకేవం, తాడూరి వెంకటేష్‌లు ఎన్నికయ్యారు. సభ్యులుగా తిగుళ్ల నర్సింహా, కోర్పురి లింగయ్య, బొడ్డుపల్లి మల్లేశం, పొలెపలనఇల ముత్యాలు, సిలివేరు నరేష్, రాదారపు జంగయ్యలు ఎన్నికయ్యారు. ఈ సమావేవంలో మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, ఓరుగంటి గోపాల్, మల్కాజిగిరి కృష్ణ, తిగుళ్ల చంద్రయ్య, చిలువేరు జంగయ్య, నర్సింహా, గాలయ్య, ముత్యాలు, వెంకటేష్, నర్సింహా, శ్రీకాంత్, కృష్ణ, నరసింహా, అంజయ్య, మల్లేశం, తాడూరి సత్యం, ఆంజనేయులు, బొడ్డుపల్లి రాజు తదితరులున్నారు.



## ధర్మస్థల ఘటనపై ప్రతి ఒక్కరు స్పందించాలి

,సూర్యాపేట టౌన్, ఆగస్టు 01, (ప్రభాతవార్త):



గురువారం పట్టణంలోని రాఘవ్ ప్లాజా వద్ద భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు పుస్తెల సృజన మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని ముఖానికి నల్ల బ్యాడ్జీలు కట్టుకొని మౌనం పాటించి వారు మాట్లాడుతూ శుక్రవారం మాట్లాడుతూఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థల పుణ్యక్షేత్రంలో వెలుగులోకి వచ్చిన ఘటన సమాజాన్ని తీవ్రంగా కలచివేస్తోంద అన్నారు.గతంలో అక్కడ స్వచ్ఛతా (పారిశుద్ధ్య) కార్మికుడిగా పనిచేసిన వ్యక్తి స్వయంగా పోలీస్ స్టేషన్కు వెళ్లి 1995 నుండి 2014 మధ్య అనేక మంది మహిళలు, చిన్నారుల మృతదేహాలు అక్కడ బలవంతంగా ఖననం చేయబడ్డాయని ఆ దారుణాలు చూడలేక తను అక్కడ నుండి పారిపోయి దూరంగా ఉన్నానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ దారుణ ఘటనలో వంద మందికి పైగా హత్యకు గురయ్యారని పోలీసులకు ఫిర్యాదు చేశాడని. ఇన్ని నేరాలు జరిగిన క్రమంలో స్థానిక పోలీసులు ఇతర ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు పసిగట్ట లేకపోయారు అని మానవ హక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో విచారణ స్వతంత్రంగా జరపాలని డిమాండ్ చేశారు . ఇందులో కొంతమంది పైన లైంగికదాడులు జరిగినట్లు వారు ఆరోపించారు ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు

## రేషన్ కార్డుల మంజూరు పత్రాలు అందజేత

.నూతనకల్.. ఆగస్టు 02 (ప్రభాతవార్త).



.మండల పరిధిలోని బక్క హేముల తండా లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామే ల్ ఆదేశానుసారం నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి లు శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని,మన ప్రజా ప్రభుత్వంలో ప్రజల బాధలు తీరాయని, పేద ప్రజల కడుపు నిన్నిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గడ్డమీది శ్రీనాథ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కేతావత్ మంగత్య నాయక్,లక్పతి నాయక్, నేనావత్ పంతుల,బాల్ సింగ్, దామోదర్ నాయక్, దేవోజి, శంకర్ నాయక్, సైదా, మూడు వీరన్న,పాతులోతు రవి,వెంకన్న, సురేందర్,రవి,మోహన్, దేవరకొండ సాయి తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 01, (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు అన్ని రంగాల్లో 42!! రిజర్వేషన్ను తక్షణమే అమలు చేయాలని యునైటెడ్ పూలే ఫ్రెంట్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి రామ్ కోటి ప్రజాపతి, రావమల్ల బాలకృష్ణ లు డిమాండ్ చేశారు. బిసిలకు 42!! రిజర్వేషన్ బిల్లు సాధనకై తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో ఈనెల 4, 5, 6, 7 తేదీల్లో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 72 గంటల నిరవధిక నిరాహార దీక్ష వాల్ పోస్టర్లను శుక్రవారం స్థానిక జే ఫంక్షన్ హాల్లో ఆవిష్కరించి మాట్లాడారు. కాబోయే ముఖ్యమంత్రులమని చెప్పుకునే నల్లగొండ కాంగ్రెస్ రెడ్లు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డిలు బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నారు. బీసీలంతా నల్లగొండ జిల్లాలో రెడ్డిలను గెలిపించుకున్నారని వారు ఇప్పటికైనా బీసీల రిజర్వేషన్ కోసం ప్రశ్నించాలని లేని పక్షంలో బీసీల చేతుల్లో భూస్థాపితం తప్పదని హెచ్చరించారు. అదుగున ఉన్న బీసీ బిల్లులను పార్లమెంటులో, అసెంబ్లీలకు పంపి 9వ షెడ్యూల్లో చేర్చిన ఘనత కల్వకుంట్ల కవితదే అన్నారు.. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పగిళ్ల సైదులు, రెడ్డబోయిన నరేష్, కె వీరబాబు, సట్టు మురళి, వేముల వీరమల్లు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు గొట్టిపర్తి లింగయ్య, ఎలకపల్లి సైదులు, ప్రవీణ్, రాసమల్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్ పహాడ్ ఏపీఎం గా దాసరి అంజయ్య

పెన్ పహాడ్,ఆగస్టు 01( ప్రభాత వార్త )



పెన్ పహాడ్ మండల ఏ పీ ఎం గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన దాసరి అంజయ్య. భువనగిరి నుండి బదిలీపై వచ్చి పెన్ పహాడ్ ఏ పీ ఎం గా బాధ్యతలు స్వీకరించారు . పెన్ పహాడ్ మండలంలో తొమ్మిది సంవత్సరముల నుండి విధులు నిర్వహిస్తున్న ధారావత్ అజయ్ నాయక్ బదిలీపై గరిడేపల్లి మండలానికి వెళ్లారు .

## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం పని చేస్తుంది



తుంగతుర్తి . ఆగస్టు 1 (ప్రభాత వార్త )

అభివృద్దే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలో అంగన్వాడి భవనం, గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. వెలుగు పల్లి లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం , 12 లక్షల రూపాయల తో అంగన్వాడి భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధికి ఇంత కృషి చేస్తున్నారని అన్నారు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు రెండు లక్షల వరకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు ,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం వంటి పథకాలను అందుబాటులోకి తెచ్చి పేదలకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, టిపిసిసి మెంబర్ గుడిపాటి నరసయ్య, ఎంపీడీవో శేషు కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్, సోమ్లా నాయక్, సుధాకర్ నాయక్. పగిళ్లలక్ష్మ కృష్ణ శ్రీరంగం ,మల్లేష్, దాసరి శ్రీను, నాగరాజు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల దర్యాప్తు ఉన్నతాధికారులకు నివేదిక అందజేత

నూతనకల్.. ఆగస్టు 01 (ప్రభాతవార్త).

.మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం1 లో అంగన్వాడి ఆయా గురువారం బాలుడిని చితక బాదిన విషయమై మండల ప్రత్యేక అధికారి సిడిపిఓ. మండల అధికారులు శుక్రవారం దర్యాప్తు నిర్వహించారు.అంగన్వాడి కేంద్రాన్ని,బాలుడిని,వారి తల్లి తల్లిదం డ్రులను,ఆయా ను సంఘటన జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నివేదికలను సంబంధిత పై అధికారులకు పంపినట్లు వారు తెలిపారు.పై అధికారుల పరిశీలన అనంతరం అంగన్వాడి ఆయా పై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలు,ఎంపీడీవో సునీత, సిడిపిఓ శ్రీవాణి అంగన్వాడి సూపర్వైజర్ మంజులత,పంచాయతీ కార్యదర్శి ఉమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

మోతె ఆగస్టు 1 (ప్రభాత వార్త

నీరు త్రాగేందుకు వెళ్లి విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందినసంఘటన మండల పరిధిలోని కూడలి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గుజ్జ రవి కి చెందిన గేదె రోజు మాదిరిగా మేతకు వెళ్లి పాలేరు వాగు లో నీరు త్రాగేందుకు వెళ్లి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు గేదె విలువ 50 వేలు ఉంటుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

## ఏకపక్ష రోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం

తిరుమలగిరి ఆగస్టు 1 (ప్రభాతవార్త).



ఏకపక్ష రోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు తిరుమలగిరి మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు, జీవో 99 ద్వారా మాల వర్గం నిర్వీర్యమవుతోందన్నారు, నీట్ ఉద్యోగాలు,మెడికల్ ఇంజనీరింగ్, సీట్లలో రోస్టర్ విధానం రద్దు చేయాలని ఎస్సీ కేటగిరీలో మాలలకు అన్యాయం చేసే పాయింట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశంపై పునరాలోచన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో,సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకోబ్, తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్, తిరుమలగిరి మండల అధ్యక్షుడు గంట సందీప్, నాగారం మండల అధ్యక్షులు పెరుమల్ల జాన్ వెస్లీ, ఉపాధ్యక్షులు వంపు అమృతి, గుండె పూరి అధ్యక్షుడు బలిక నాగేష్, గంట సాల్మోన్ ,మధ్యల ఇస్తారు,గంట రవి,దాసరి ప్రకాష్,వేరుపుల వెంకన్న,మద్దెల లారెన్స్, బోసు పోతుల సురేష్, చింటూ,పెరుమల్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు వరాలు

పెన్ పహాడ్, ఆగస్టు1( ప్రభాత వార్త )



పాడి రైతన్నల అభ్యున్నతి కొరకు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టిన పశువుల షెడ్ నిర్మాణం లో పాడి రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. పశువుల కు ఎండ వానలకు రక్షణ కల్పించడానికి ఇది చక్కని అవకాశం గా ఉపయోగపడుతుంది. ఈ పథకం కింద 85 వేల నుండి 90 వేల వరకు సబ్సిడీ లభిస్తుంది. నిర్మాణ ప్రక్రియ ఇలా దీని నిర్మాణంలో బేస్మెంట్, లింటెల్, రూఫ్ లెవెల్ స్థాయిలు ఉంటాయి. నిర్మాణం పూర్తయిన తర్వాత ఈజీఎస్ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శి లబ్దిదారులకు అందజేస్తారు. కొన్నిచోట్ల పాడి రైతులు పెట్టుబడి పెట్టి షెడ్లు నిర్మించాలంటే ఆర్థిక స్థోమత లేక వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తుంది. జాబ్ కార్డ్, రేషన్ కార్డ్ తప్పనిసరి పాడి రైతులకు జాబ్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఐదు ఎకరాల కంటే తక్కువగా ఉన్న రైతులు అర్హులు. గ్రామపంచాయతీ నుండి అనుమతి పత్రం, పశు వైద్యాధికారి నుండి పశువులు కలిగి ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా కలిగి ఉండి.ధ్రువీకరణ పత్రాలను సంబంధిత అధికారులకు అందజేసి రాయితీని పొందాలని అధికారులు తెలుపుతున్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలి: మండల పశు వైద్యాధికారి వెంక ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని. ధ్రువీకరణ పత్రాలను సమకూర్చుకొని సంబంధిత అధికారులకు అందజేయాలని మండల పశు వైద్య అధికారి అనంతుల వెంకన్న కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల అదనంగా మంజూరు చేసి అర్హులకు అందజేయాలి

.నాగారం ఆగస్టు 01 (ప్రభాత వార్త

నాగారం మండల కేంద్రానికి ఇటీవలే మంజూరైన 24 ఇందిరమ్మ ఇండ్ల కాక అదనంగా మరో 100 ఇండ్లు మంజూరు చేసి అర్హులకు అందజేయాలి అని కోరుతూ శుక్రవారం నాగారం మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో మారయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ లో నిజమైన అర్హులకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇల్లు అందచేయకపోతే ప్రజల పక్షాన ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు కూరం వెంకన్న చిప్పలపెల్లి చిరంజీవి గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక సైదులు నాయకులు గంట నర్సయ్య పానగంటి వెంకన్న కడారి లింగమల్లు ఎల్లయ్య మధు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ

## ద్వారా పేదలకు ఆహార భద్రత

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

## కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి

మోతె.. ఆగస్టు 1 ప్రభాత వార్త.

. సన్న బియ్యం పంపిణీ,నూతన రేషన్ కార్డుల మంజూరు చేయటం ద్వారా పేదలకు ఆహార భద్రత కల్పించడం జరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తో కలిసి మోతె మండల కేంద్రంలోని రైతువేదిక నందు శుక్రవారం మోతె మండలానికి చెందిన లబ్దిదారులకి నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఉగాది పర్వదినాన హుజూర్నగర్ పట్టణం నందు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల కృషి తో పేదవారు కడుపునిండా అన్నం తినే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని, అలాగే ఇటీవల జూలై 14 న తిరుమలగిరి నందు రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగిందని ఈ రెండు కార్యక్రమాలు మన జిల్లాలో జరగటం మన అదృష్టం అని తెలిపారు. మోతె మండలంలో ఈరోజు 277 మందికి నూతన రేషన్ కార్డులు, అలాగే 1091 కార్డులలో అదనపు కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డులు రానివారు కొత్త కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తదుపరి అధికారులు అర్హత ఉంటే రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.దశాబ్ద కాలం పాటు సామాన్యులకు అత్యవసరమైన ఇండ్లు, రేషన్ కార్డులు గత పాలకులు ఇవ్వలేదని మీరు నమ్మకంతో ఈ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ,ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలకు కడుపునిండా అన్నం తినాలనే సన్న బియ్యం పంపిణీ చేయడం




జరుగుతుందని , నూతన రేషన్ కార్డులు,అదనపు కుటుంబ సభ్యుల నమోదు చేయడం జరుగుతుందని మీకు నూతన రేషన్ కార్డు ఇవ్వటం మా అదృష్టంగా భావించి మీ కుటుంబ సభ్యులకు అందరూ కడుపునిండా అన్నం తినే విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మోతె మండలంలో 28 షాపుల నందు 14497 కార్డులు ఉన్నాయని వీటిలో 42 వేల కుటుంబ సభ్యులు ఉన్నారని తెలిపారు. మోతె మండలంలో ధరఖాస్తు చేసుకున్న 97!! మందికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని ఇంకా ఎవరికైనా రేషన్ కార్డులు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని తదుపరి అధికారులు పరిశీలించి అర్హత ఉంటే రేషన్ కార్డు మంజూరు చేస్తారని తెలిపారు. మీ అందరికీ ప్రభుత్వం తరపున మంచి సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు, డిఎస్ఓ మోహన్ బాబు,తహసిల్దార్ వెంకన్న,ఎంపీడీవో ఆంజనేయులు, డి టి పుష్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పి పుల్లారావు , కాంగ్రెస్ నాయకులు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సౌభాగ్యలక్ష్మీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన

సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 01, ప్రభాతవార్త



:జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రావణమాస శోభతో పులకించింది. శ్రావణమాసంలో రెండవ శుక్రవారం రోజున తెల్లవారుజామున లక్ష్మీ శ్రీ అమ్మవారికి విశేష తిరుమంజనం స్నపనములు నిర్వహించి పట్టు వస్త్రములతో అలంకరించి అమ్మవారిని సహస్రనామాలతో లక్ష కుంకుమార్చన ఘనంగా నిర్వహించి సౌభాగ్య లక్ష్మీ శ్రీ రావమ్మా.... అంటూ మంగళహారతులు పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు అమ్మవారి వైభవాన్ని భక్తులకు తెలుపుతూ ఈ శ్రావణ మాసంలో లక్ష్మీ శ్రీ అమ్మవారిని ఆరాధించి, అర్చించిన వారికి సకల సౌభాగ్యములు అష్ట ఐశ్వర్యములు కలుగుతాయని తెలిపారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అన్న ప్రసాదం అందజేశారు. పవిత్రోత్సవములకు అంకురార్పణ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం నిర్వహించే పవిత్రోత్సవ కార్యక్రమాలకు శనివారం సాయంత్రం అంకురార్పణ చేశారు. మూడు రోజులపాటు పవిత్రోత్సవములు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డిలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం

## పలువురు ఉద్యోగులు బదిలీలు

సూర్యాపేట ఆగస్టు01(ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సాఫీగా అమలు చేయడంలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు పరిపాలన పరమైన కారణాల వల్ల సూర్యాపేట జిల్లాలో కొంతమంది సాంకేతిక సహాయకులను బదిలీ చేసినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వి.వి. అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు .ఈ మేరకు ఆయన ఉత్తర్వులను జారీ చేస్తూ అనంతగిరిలో పనిచేస్తున్న జి. సుజాతను చిలుకూరుకు, బి. ఆంజనేయులు ను నడిగూడెంకు,యు. శ్రీలక్ష్మి ని మేళ్లచెరువుకు బదిలీ చేసినట్లు తెలిపారు. అలాగే చిలుకూరులో పనిచేస్తున్న బి. ప్రవంతిని అనంతగిరి కి, నడిగూడెంలో పనిచేస్తున్న పి. సురేష్ ను అనంతగిరికి, మేళ్లచెరువులో పనిచేస్తున్న ఎం. అశ్వినిని అనంతగిరి కి బదిలీ చేసినట్లు వెల్లడించారు. బదిలీ అయిన సాంకేతిక సహాయకులు వెంటనే వారి చార్జీలను అప్పగించి నూతన కేంద్రాలలో విధులకు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఈ మేరకు సంబంధిత పిడిలు,ఎంపీడీవోలు బదిలీ అయిన సాంకేతిక సహాయకులను విధుల నుండి విడుదల చేయడంతో పాటు, నూతన కేంద్రాలలో విధులకు రిపోర్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఘనంగా శ్రావణమాస పూజలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 1



శ్రావణమాసం సందర్బంగా పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుకగల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.శ్రావణమాస పూజా కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకార్చనలు,అమ్మవారి సన్నిధిలో మహిళలు కుంకుమార్చనలు ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ , ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ పద్మల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ప్రతిరోజు జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని భక్తులు స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు అన్నారు.కార్యక్రమంలో భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

బీబీనగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త:

యాదాద్రి జిల్లా జూడో, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాల ఆవరణలో శుక్రవారం జిల్లా స్థాయి జూడో పోటీలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జూడో క్రీడా పోటీల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపు ఓటములను సమానంగా



స్వీకరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారని అన్నారు. ఈ పోటీల్లో ఎందరో నూతన క్రీడాకారులు వెలుగులోకి వచ్చారన్నారు.క్రీడల్లో గెలుపొందిన వారిని అభినందించి మెడల్స్ అందజేశారు. గెలుపొందిన వారు 5, 6, 7 తేదీల్లో




వరంగల్ నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. జిల్లా జూడో అసోసియేషన్ ఉపాధ్యక్షులు సాయికుమార్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా డివై ఎస్ఓ ధనంజయ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్, సిఐ ఎం. ప్రభాకర్ రెడ్డి, ఎస్సై రమేష్, రాష్ట్ర జూడో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు షేక్ పర్వేజ్, జిల్లా అధ్యక్షులు దేవులపల్లి బ్రహ్మం, ఉపాధ్యక్షులు ఆకుల సాయికుమార్, ప్రధాన కార్యదర్శి షేక్ సోహెల్, కోశాధికారి బి. రితిక్ సాగర్ టెక్నికల్ చైర్మన్ గుమ్ముల రాజశేఖర్, కార్యదర్శులు ఆకుల కిషోర్, ఉపాధ్యక్షులు జూపల్లి రాకేష్, మిట్ట సంపత్, వట్టిపల్లి సుమంత్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, నాయకులు దేవరుప్పుల పృథ్వీరాజ్, ప్రధానోపాధ్యాయులు లహరి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

సూర్యాపేట టౌన్, ఆగస్టు 01, ప్రభాతవార్త:

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,ఆరోగ్య శాఖ సంయుక్తంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూర్యాపేట ప్రసూతి విభాగం లో శుక్రవారం తల్లిపాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని దయానందరాణి మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ బిడ్డ పుట్టిన గంటలో ఇచ్చే పాలను ముర్రుపాలని, ఈ పాలను బిడ్డకు మొదటి టీకా గా అభివర్ణిస్తారని, వీటి ద్వారా బిడ్డకు అధిక రోగ నిరోధక శక్తి అందజేయబడుతుందని తెలియజేశారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రవణ్ మాట్లాడుతూ ఒక తల్లికి మాతృత్వం అనేది బిడ్డకు పాలు ఇవ్వడంలోనే ఉన్నదని,ఇటువంటి తల్లిపాలను ఎటువంటి అపోహలకు తావు లేకుండా బిడ్డలకు తప్పకుండా అందించాలని అవి బిడ్డ ముందు భవిష్యత్తుకు ఎంతో ఆవశ్యకమని తెలియజేశారు.సీనియర్ పెడియాట్రిషియన్ శ్రీకాంత్ మాట్లాడుతూ మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు మాత్రమే అందించాలని వాటిలో బిడ్డకు కావాల్సిన పోషక పదార్థాలు సమపాలనలో అందించబడుతాయని, డబ్బాపాలను వినియోగించడం తగ్గించాలని కోరారుఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్లు, హాస్పిటల్స్ స్టాఫ్ నర్స్ లు మరియు అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....



# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్ లకు నాణ్యమైన వైద్యం అందించాలి

*.మోటకొండూర్ ఆగస్టు 1 ప్రభాతవార్త*





మ్తండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది అందరూ ప్రతిరోజు విధులకు హాజరవుతున్నారా లేదా అని ఆరా తీశారు. రోజు కు ఓపి కి ఎంత మంది వస్తున్నారని, ఇప్పటివరకు ఎంతమంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసు కున్నారు. అన్ని మందులు అందు బాటులో ఉన్నాయా అవసరమైన మందులను అందు బాటులో ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా అంటువ్యాధులకు అవసరమైన మందులు నిల్వ ఉంచుకోవాలని ఆసుపత్రికి వచ్చిన పేషెంట్స్ వద్దకు వెళ్లి మెడిసిన్ బయటి నుండి తెచ్చుకోమని వైద్య సిబ్బంది ఏమైనా చెప్పారా అని ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గత నెల, ఈ నెలలో ఎన్ని ఈ డిడి లు ఎన్ని, ఆసుపత్రి లో ఎన్ని ప్రసవాలు జరిగాయని వైద్యా ధికారులను అడిగి తెలుసుకున్నారు ఇక్కడ నుండి మన జిల్లా ఆసుపత్రికి ఎన్ని కేసులు డెలివరీ కి పంపించారని, ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ అయిన గర్భిణి కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడుతూ ఆసుపత్రి లో డాక్టర్స్, సిబ్బంది ఎలా సహకరించారని, వైద్య సదుపాయాలు ఎలా ఉన్నాయని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ చాలా బాగా చూసుకున్నారని ఎలాంటి ఇబ్బంది జరగలేదని, ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా డెలివరీ చేశారని, వాక్సిన్ కూడా వెంటనే వేశారని తెలిపారు. ఆసుపత్రి కి మళ్లీ ఒకసారి వచ్చి చెకప్ చేయించుకోమని కాల్ కూడా చేశారని కుటుంబ సభ్యులు కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తేరట్‌పెల్లి అంగన్వాడీలో సౌకర్యాల కొరత

*గట్టుప్పల్,1ఆగష్టు,ప్రభాతవార్త:*







గట్టుప్పల్ మండలం తెరటుపెల్లి గ్రామంలో ప్రస్తుతం 3 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నప్పటికీ సిబ్బంది కొరతతో పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొత్తం 33మంది చిన్నారులు ఈ సెంటర్లలో చేరారు. అయితే ఈ మూడు కేంద్రాల్లో ఒక కేంద్రానికి పూర్తిగా సిబ్బంది లేకుండా పనిచేస్తుండటం గమనార్హం. మిగిలిన రెండు కేంద్రాలలో ఒక్కో కేంద్రంలో 11మంది పిల్లలు మాత్రమే ఉన్నారు. చిన్నారుల తల్లి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు దృష్ట్యాఅవసరమైన భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. అదేవిదంగా తెరట్‌పెల్లి గ్రామానికి చెందిన మార్కండేయ కాలనీలో నివసిస్తున్న దెందె మౌనిక మాట్లాడుతూ తాము నివసిస్తున్న చోటనుంచి అంగన్వాడీ కేంద్రం దూరంగా ఉండటంవల్ల పిల్లలను అంగన్వాడీకి పంపడం చాలా కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మార్కండేయ కాలనీలోనే సిబ్బందిని నియమించి, అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారుల హక్కులను గౌరవించి ప్రభుత్వం వీరి వినతికి స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

*కొండమల్లేపల్లి,1ఆగష్టు,ప్రభాతవార్త:*

ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్లకు రూ. 2లక్షలు, ఆయాలకు రూ. 1లక్ష ఇంతవరకు చెల్లించకపోవడంవల్ల వారి పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విదంగా టీచర్లకు రూ. 18వేలు వేతనం చెల్లించాలని కోరారు. అంగన్వాడీ అద్దెలు, గ్యాస్‌బిల్లులు, ఆరోగ్యలక్ష్మి బిల్లులు ప్రతి నెల చెల్లించాలని అన్నారు. నాలుగేళ్ల నిండిన చిన్నారులను మాత్రమే ప్రీ ప్రైమరీపాఠశాలలో చేర్చుకోవాలనే నిబంధనలు అంగన్వాడీ కేంద్రాలకు, నూతన విద్యావిధానం మద్య తేడాలు స్పష్టంగా లేకపోవడంవల్ల అంగన్వాడీ టీచర్లు ఆంధోళన చెందుతున్నారని అన్నారు. అంగన్వాడీ స్కూల్స్ ను ప్రీప్రైమరీ స్కూల్స్ గా మారిస్తే అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు అందులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. టీచర్ల సర్వీస్‌ను బట్టి సూపర్వైజర్ పోస్టులలో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేదిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని అన్నారు.

# కుర్నవల్లి సొసైటీకి ఏమైంది..?



*తల్లాడ, ఆగస్టు 01, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటీ పర్సన్ ఇంఛార్జిగా జి. శ్రీనివాస కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కుర్నవల్లి సొసైటీపై తీవ్ర అవినీతి ఆరోపణలు రావడంతో 20 రోజుల క్రితం కోటి ఆరు లక్షల రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపిస్తూ డిసిఓ సొసైటీ సీఈఓ ఒగ్గు నరసింహారెడ్డిని సస్పెండ్‌చేస్తూ పాలకవర్గంపై చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు లేఖ వ్రాయడంతో శుక్రవారం సొసైటీ పర్సన్ ఇంఛార్జిగా జి. శ్రీనివాస కుమార్ గా నియమించాలని డిసిఓకు ఆదేశాలు జారీచేయడంతో శ్రీనివాస్‌కుమార్‌ను డిపిఓ పర్సన్ ఇంఛార్జిగా నియమించగా బాధ్యతలు స్వీకరించారు. రెండు రోజుల్లో పాలకవర్గాన్ని రద్దు చేస్తూ గ్రామసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా శ్రీనివాస కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు అన్నెం కోటిరెడ్డి, అన్నెం వెంకటేశ్వరరెడ్డి ఽ లి ని శుభాకాం క్షలు తెలి పారు. ఏది ఏమైనా నాలుగు నెలలనుండి కుర్నవల్లి సొసైటీ వివాదాలకు కేంద్ర బిందువు కావడంతో పాలకవర్గానికి గడవు ఉన్నా అవినీతి ఆరోపణ లతో కమిటి రద్దయ్యే పరిస్థితి ఏర్పడింది.

## తల్లిపాల వారోత్సవాలు

*తల్లాడ, ఆగస్టు 01, ప్రభాతవార్త*



బాలపేట అంగన్‌వాడీ సెంటర్ ఎస్సీ కాలనీలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఏసిడిపిఓ మాట్లాడుతూ నవ్యశ్రీ తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాలలో ఉండే పౌష్టిక విలువల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె. సత్యవతి, అంగన్‌వాడీ టీచర్స్ రుక్మిణి, వరలక్ష్మి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో



*తుర్కపల్లి ఆగస్టు 1 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి, కోనాపురం, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఎంపీడీవో లెంకల గీతారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అన్నారు. అనంతరం దత్తాయిపల్లి గ్రామంలో వృద్ధాప్య పెన్షన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. వృద్ధులకు పెన్షన్ సరిగా అందుతుందా లేదా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు నరసింహ, సందీప్ రెడ్డి, అల్తాఫ్ పాల్గొన్నారు.

## సన్నాహక గర్జన సభను విజయవంతం చేయాలి



*.ఆలేరు ఆగస్టు 1 ప్రభాతవార్త*

స్తన్నాహక గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు శుక్రవారం ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కందుల నర్సింగరావు ఆధ్వర్యంలో చేయూత పెన్షన్ దారుల గ్రామ చైతన్య సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ నెల 13న హైదరాబాదులో నిర్వహించే వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని, సభకు దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు, పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో ఎడ్ల ప్రతాప్ రెడ్డి, పల్లపు ఉమ, లోడి అండమ్మ, నోముల లక్ష్మీ ్మ నర్సయ్య గౌడ్, దాచ భిక్షపతి పద్మ శాలి, కందుల యాదగిరి, కోరుటూరి లక్ష్మీ ్మ నర్సమ్మ, మల్లమ్మ, పద్దం పోషయ్య, దంతురి అంజమ్మ, తూర్పటి ఎల్లయ్య, తూర్పటి అగ్గి రామయ్య, కందుల అబ్బ సాయిలు, తూర్పటి రేణుక, తూర్పటి రాజేశ్వరి, నర్సమ్మ, కందుల యాదగిరి, కందుల పెద్ద చంద్రయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి తావులేకుండా విధులు నిర్వర్తించాలి

### .. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంత రాజుగౌడ్

*మర్రిగూడ,1ఆగష్టు,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది వారి విధులపట్ల బాధ్యతాయుతంగా నడుచుకోవాలని, అవినీతికి పాల్పడితే ఊరుకునేదిలేదని మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంత రాజుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శివస్వరూపరాణి నిధుల దుర్వినియోగంపై గత నెల 25న తాను రాష్ట్ర డైరెక్టర్ అనిల్ నికోలస్‌ని కలిసి ఫిర్యాదు చేశానని, అధికారులు విచారణ చేపట్టి రాష్ట్ర డైరెక్టర్ ఆదేశాలమేరకు ఆమెను సస్పెండ్ చేస్తూ మోడల్ స్కూల్ అదనపు డైరెక్టర్ శ్రీనివాసచారి ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చేసిన అవకతవకలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానని గుర్తు చేశారు. మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది అవినీతిపాల్పడినట్లు తెలిస్తే ఊరుకునేదిలేదని అన్నారు. అవినీతికి పాల్పడిన ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకున్నందుకు అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజుగౌడ్‌తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు, విద్యార్థులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.